ఈ వారం ఆంధ్ర సచిత్ర వారపత్రిక చదవండి!
కుటుంబములో ప్రతి ఒక్కరు చదువదగిన కథలు, విశేషాలు యెన్నో ఉన్నాయి!!

Regd No. M. 1118

ఆంధ్రపత్రిక

సంపుటం 47 సంచిక 168

FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO

నోమవారం 19-9-1960 x x x THE ANDHRA PATRIKA - MADRAS 4 పుటలు 7 నయాపైసలు

2 GOOD LIFCO BOOKS!
లిటిల్ లిఫ్‌కో డిక్షనరీ (ఇంగ్లీష్-ఇంగ్లీష్-తెలుగు) • 628 పేజీలు • వెల రు. 3.50 • పోస్టుద్వారా రు. 4.65
లిఫ్‌కో ఆంగ్ల స్వబోధిని (తెలుగులో) • 504 పేజీలు • వెల రు. 3.00 • పోస్టుద్వారా రు. 4.00
LIFCO, Madras-17; Damodaram & Co., Appah Bldgs., Madras-1; Venkatrama & Co., Vijayawada & Branches; and Higginbothams, Rly. Stalls.

అల్లూరిపై అభినందన తీర్మానం తెస్తే ముఖ్యమంత్రిని గర్హించినట్లే

ఐక్యసంఘటన నాయకుల నిర్ణయం పైసంజీవయ్య హెచ్చరిక

తను కాటకుణ్ణి కాదని బ్రహ్మానందరెడ్డి జవాబు: వివాదంలో ముఖ్యమంత్రిదిగినందుకు విచారం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబరు 18: "ఐక్యసంఘటన వారు శ్రీ అలూరి సత్యనారాయణరాజుపై అభినందన తీర్మానం తెస్తే, అది నాపై అభినందన తీర్మానంగానే భావిస్తాను" అని ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య ఇవాళ ప్రకటించారు.

ముఖ్యమంత్రి తమ ప్రకటనలో ఇలా పేర్కొన్నారు:

"మంత్రివర్గంలో నా సహచర మంత్రి ఒకరు, ఇంకొక మంత్రిపై అభినందన తీర్మానం ప్రతిపాదించ దలచడం చాలా తీవ్రమైన విషయం. ఇది పార్లమెంటరీ సంప్రదాయానికి, ప్రజాస్వామ్య సూత్రాలకు విరుద్ధం. అల్లూరి సత్యనారాయణరాజుపై అభినందన తీర్మానంతెస్తే, అది నాపై తెచ్చిన అభినందన తీర్మానమే అవుతుంది. దాన్ని నుర్కొనడానికి నేను సిద్ధంగాఉన్నాను."

ఐక్యసంఘటన నాయకులు నిన్న రాత్రి సమావేశమై, కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ అల్లూరి లేనిపోని ఆరోపణలు చేస్తున్నందుకు ఆయనను అభినందిస్తూ శాసనసభ కాంగ్రెస్‌పార్టీలో తీర్మానం తీసుకోవాలని నిశ్చయించారు. ఇందుకు సమాధానంగా ముఖ్యమంత్రి ఈ ప్రకటన చేశారు.

బ్రహ్మానందరెడ్డి ప్రకటన

ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, ఒక ప్రకటనచేస్తూ తను అల్లూరి సత్యనారాయణరాజుపై అభినందన తీర్మానాన్ని ప్రతిపాదించడం లేదని, ఇందుకు కారకుడు తనుకాదని పేర్కొన్నారు.

"అభినందన తీర్మానానికి బ్రహ్మానందరెడ్డి కారకుడనడం తప్పు. క్రమశిక్షణకు విరుద్ధంగా విపరీతమైన పనులు చేసి ముఖ్యమంత్రి వెనకాల దాక్కొనడం అల్లూరి సత్యనారాయణరాజు పన్నుగడ. అల్లూరి కూటమిని, ముఖ్యమంత్రి ఈ తీగాదాల్లోకి దిగజారడం చాలా దురదృష్టం" అని బ్రహ్మానంద రెడ్డి అన్నారు.

సమితి సమావేశం: హాజరవుటకు ప్రధాని నెహ్రూ నిర్ణయం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 18: ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ 15 వ సమావేశానికి హాజరవుటకు ప్రధాని శ్రీ నెహ్రూ నిశ్చయించారు. అని నేడిక్కడ అధికార పూర్వకముగా తెల్పబడినది.

సెప్టెంబర్ 24 వ న్యూయార్క్ కు ప్రధానినెహ్రూ ఢిల్లీనుంచి బయలుదేరుతారు. మరుసటిదినం న్యూయార్క్ చేరుతారు. వారంలేక 10 దినాలు న్యూయార్క్‌లో శ్రీ నెహ్రూ ఉండదలచారు. ప్రధాని వెంట విదేశాంగశాఖ కార్యదర్శి శ్రీ యస్. దత్ వెళుతారు.

తృతీయప్రణాళిక మంత్రుల ఢిల్లీ ప్రయాణం

హైదరాబాదు, సెప్టెంబరు 18: ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య, ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి పి. డబ్ల్యుడి మంత్రి శ్రీ అల్లూరి ఇవాళ ఒకేవిమానంలో ఢిల్లీ వెళ్లారు. తృతీయ పంచవర్ష ప్రణాళికపై ప్రణాళికాసంఘంతో చర్చిస్తారు.

అల్లూరిపై అభినందన

శాసనసభ కాంగ్రెస్ పార్టీచే తీర్మానం చేయించాలని ఐక్యసంఘటన నిర్ణయం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబరు 17: అఖిలభారత కాంగ్రెస్ అధ్యక్షునిపై పి. డబ్ల్యు. డి. మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు చేసిన ఆరోపణలు కాంగ్రెస్ ప్రతిష్ఠను, క్రమశిక్షణను దెబ్బకొట్టేటంత తీవ్రమైనవని, ఆయన ధోరణిని గర్హించవలసిందిగా, శాసనసభ కాంగ్రెస్‌పార్టీని కోరడానికి ఐక్యసంఘటన నిశ్చయించిందని, సంఘటన ప్రతినిధి ఒకరు వెల్లడించారు.

ఐక్య సంఘటన నాయకులు, ఇటీవల ఢిల్లీ చర్చలు, పార్లమెంటరీ బోర్డు సమావేశాలు- తర్వాతి ఇప్పటి పరిస్థితిని సమీక్షించేందుకు ఇవాళ సమావేశమైనారు. ఈ సమావేశం పూర్తిఅయిన తర్వాత ఐక్య సంఘటన ప్రతినిధి ఒకరు పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ, రాష్ట్రంలో కాంగ్రెస్ వ్యవహారాలకు సంబంధించిన అన్ని విషయాలు పూర్తిగా కాంగ్రెస్ అధిష్ఠానవర్గానికి అవగతమైనందుకు ఐక్య సంఘటన వారు తృప్తి చెందారు అన్నారు.

ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు తనంతట తాను రాజీనామా చేయకపోతే, అవిశ్వాసతీర్మానం తీసుకొని రావడం న్యాయమని, ప్రదేశ్ కాంగ్రెస్ సందేశానికి తేదీ నిర్ణయించడమే తిరుగాయి అని ఆయన చెప్పారు.

ఐక్యసంఘటన సమావేశానికి బ్రహ్మానందరెడ్డి అధ్యక్షత వహించారు. రాత్రి చాలా బ్రొద్దుపోయేదాక సమావేశం కొనసాగింది.

అల్లూరి ప్రసంగాలు

అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షులపై శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు, దౌర్జన్యకారరహితంగా తీవ్రమైన ఆరోపణలు చేస్తున్నారని ఆయన ప్రసంగాలు, ఆరోపణలు భారత కాంగ్రెస్ ప్రతిష్ఠకు, క్రమశిక్షణకు దెబ్బ అని ఐక్య సంఘ సంఘటనవారు అభిప్రాయపడుతున్నట్లు ఆ సంఘటన ప్రతినిధి ఒకరు చెప్పారు. ఒక రాష్ట్రం మంత్రి అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షుణ్ణి బాహాటంగా, లజ్జా విహీనంగా విమర్శించడం మొట్టమొదటిసారిగా వింటున్నాం. ఇది ఇట్లాగే పాగితే జాతీయసంస్థ గౌరవం తెలుతుంది. బాధ్యతగల ఒక మంత్రి ఇలా ఉన్నత్తి పోయడం చాలా తీవ్రమైన విషయంగా భావించి, ఆ మంత్రి అక్రమ చర్యలను బహిరంగంగా గర్హించడానికి ఐక్యసంఘటన నిశ్చయించుకున్నది. శాసనసభ కాంగ్రెస్‌పార్టీలో ఒకతీర్మానం లేదలచింది. ఈ విషయంపై పార్టీ సమావేశాన్ని ఏర్పాటుచేయడానికి అవసరమైన రిక్విజిషన్ నోటీసు త్వరలోనే పంపుతుంది" అని ఆయన వెల్లడించారు.

"మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కామరాజు కాంగ్రెస్ మాజీఅధ్యక్షుడు శ్రీ ధేబర్ రాష్ట్రకాంగ్రెస్‌లో ఉభయ వర్గాలమధ్య రాజీకి ప్రయత్నించి విఫలులైన తర్వాత ఇప్పుడేర్పడిన పరిస్థితిని, ఈ సమావేశంలో ఐక్యసంఘటన నాయకులు పరిశీలించారు. అధికారంలోఉన్న వర్గంవారి చర్యలపై అటు ప్రదేశ్ కాంగ్రెస్‌లోనూ, ఇటు శాసనసభ కాంగ్రెస్‌లో ఖచ్చితమైన నిర్ణయాలు తీసుకోవలసిన సమయం వచ్చింది. ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు తనంతతాను రాజీనామా ఇవ్వకపోయినట్లయితే, అవిశ్వాసతీర్మానం తీసుకొని రావడం న్యాయం. ప్రదేశ్ కాంగ్రెస్ సర్వసభ్య సమావేశమే తిరుగాయి." అని ఆయన అన్నారు. ఏ తేదీన సమావేశం జరగాలని కోరుతారో ఆయన ఉజ్జాయింపుగానైనా చెప్పలేరు.

అల్లూరిపై అభినందన తీర్మానం తీసుకొనిరావాలని ఐక్యసంఘటన నిర్ణయించడంతో ఉభయవర్గాలమధ్య సామరస్యానికి అవకాశాలు సన్నగిల్లాయని అభిజ్ఞులు భావిస్తున్నారు. ఈ నెల 28 న శ్రీ ధేబర్ మళ్లీ ఇక్కడికివచ్చి ఉభయ వర్గాల నాయకులతో సంప్రతింపులు జరిపిన తర్వాతగాని పరిస్థితి మరింత స్పష్టంకాదు.



ఈనెల 15 వ తేదీన బెంగుళూరులో జరిగిన బ్రహ్మాండమైన బహిరంగసభలో శ్రీ నెహ్రూ ఉపన్యసిస్తున్న దృశ్యం.

యు. పి. లో 5 లక్షల ఎకరాలపైరు నష్టం

లక్నో, సెప్టెంబరు 17: వరదల ఉధృతం సందర్భంగా గతవారంలో 14 మంది మరణించారని ఉత్తర ప్రదేశ్ రెవెన్యూశాఖ ఉపమంత్రి శ్రీ మహావీర్ శుక్లా నేడు శాసనసభలో తెలియచేశారు.

5 లక్షల ఎకరాల వ్యవసాయ ప్రాంతం వరదనీటిలో మునిగిపోయిందని ఖేరీలోని లక్షన్నర ఎకరాలలోనూ 50నుండి 100 శాతంవరకూ పంటలు నష్టపడ్డాయనీ ఆయన తెలియచేశారు.

ఈ సందర్భంగా 28 వందల గ్రామాలూ, 4 వేల గృహాలూ దెబ్బతిన్నాయనీ ప్రస్తుతం అన్ని ప్రాంతాలలోనూ వరదనీరు తగ్గుముఖం పట్టిందనీ ఆయన వివరించారు.

సమితిప్రతినిధికి లుమంబాలేఖ

లియోపాల్డ్‌విల్లే, సెప్టెంబరు 18: ఇంకా లియోపాల్డ్‌విల్లేలోనే ఎక్కడో దాగివున్నాడని అందరూ భావిస్తున్న కాంగోప్రధాని లుమంబా ఐక్యరాజ్యసమితి ప్రత్యేక ప్రతినిధికి నిన్న ఒక లేఖ వ్రాశారు. స్టాన్లీవిల్లేలోవున్న తన సైనికదళాలను రాకుండా ఆపుచేసినందుకు ఆయన సమితిని విమర్శించారు.

సమితిచర్య "కాంగో ఆంతరంగిక వ్యవహారాలలో" మరింతగా జోక్యం కలుగజేసుకొనడమేఅని లుమంబా తన లేఖలో వ్రాశారు.

'ఐక్యరాజ్యసమితి సహాయాన్ని అర్థించటంలో తన ప్రభుత్వం తప్పుగా ప్రవర్తించిందేమో' అన్నారాయన.

వాషింగ్టన్, సెప్టంబరు 17: జపాన్‌కు కాను అనతికాలంలో సందర్శించదలచినట్లు వీలు కలగవచ్చునని అధ్యక్షుడు శ్రీ ఐసెన్‌హోవర్ నిన్న తెలియజేశారు.

జపాన్-అమెరికా దేశాల ధనికవ్యక్తి సంబంధ బాంధవ్యాలపైన తనకు చాలా విశ్వాసం కలదని శ్రీ ఐసెన్ హోవర్ జపాన్ ప్రధాని శ్రీ హయాటో ఇకేదాకు వ్రాసిన వ్యక్తిగత లేఖలో స్పష్టపరిచారు.

కాంగో కల్లోలం: అమెరికా, రష్యాల పరస్పరారోపణలు

సమితి అవసరసమావేశంలో నూతన ఆఫ్రికారాజ్యాల సభ్యత్వంపై తర్జనభర్జన

ఐక్యరాజ్య సమితి, సెప్టెంబరు 18: కాంగోలో కల్లోల పరిస్థితి చర్చించేందుకు సమితి అత్యవసర సమావేశం ఈ ఉదయం ప్రారంభమైనది కాని కాంగోపరిస్థితి చర్చకు రాకపోగా నూతన స్వతంత్ర ఆఫ్రికా రాజ్యాల సభ్యత్వ దరఖాస్తులపై తర్జనభర్జనలు సాగాయి. దీన్ని చర్చనీయాంశాలలో మొదటి అంశంగా చేర్చడంవల్ల ఇది తేలేదాకా కాంగో పరిస్థితి చర్చించడానికి వీల్లేకపోయింది. ఈ సభ్యత్వ దరఖాస్తుల విషయం సభ్యులు పరిశీలించడానికి సమావేశం మధ్యాహ్నం దాకా వాయిదా పడింది.

ఇంతకుముందు సమావేశంలో అమెరికా ప్రతినిధి వాడ్స్‌వార్త్ మాటలాడుతూ, కాంగోలో ప్రస్తుత కల్లోలసమయంలో సమితిసప్పు ఇంకేవరూ బయటివారు సహాయపడరాదని సూత్రాన్ని సభ్యులంతా బలపర్చాలని, కాంగోలో సమితి అధ్వర్యాన వినియోగపడే నిధికి సభ్యత్వ రాజ్యాలు ఐచ్ఛికంగా ధన సహాయం చేయాలని, దౌర్జన్యానికి దిగరాదనియు, కాంగోలీలకు సమితి చేసిన విజ్ఞప్తి సభ్యులందరు బలపర్చాలని, ఎవరైనా సరే కాంగోలో సమితి కార్యకలాపాలకు అడ్డుతగిలేట్లు, తమకుతామే ఏ చర్యలు తీసుకోకుండా చూడాలని కోరారు.

భద్రతా మండలి తీర్మానాలను రష్యా ఉల్లంఘిస్తూ, కాంగో విషయంలో తన ఇష్టానుసారం రష్యా వ్యవహరిస్తోందని, పాంకేతికులనే పేరిట వందల మందిని అక్కడికి పంపుతూ, విమానాలను లారీలను సరఫరా చేస్తోందని ఆరోపించారు.

కాంగో అంతర్జాతీయ కలహాలకు రంగం కాకుండా చూడాలని అమెరికా ప్రతినిధి విజ్ఞప్తి చేశారు.

సోవియట్ ప్రతినిధి శ్రీ జోరిన్ మాట్లాడుతూ, అమెరికాను నాటో రాజ్యాలను నిశితంగా విమర్శించారు. కలసి రాజ్య విధానానికి 'నాటో' ఉపకరణమని కాంగో సంఘటనలు రుజువు చేశాయని బ్రిటన్, అమెరికా, ఫ్రాన్సులు కాంగోలో సమైక్య సంఘటనగా ప్రవర్తిస్తున్నాయని భద్రతామండలిలో తూ చా వాటే ధోరణి అలాగే ఉందని ఆయన అన్నారు.

భద్రతామండలి ఇచ్చిన అధికారాలను హామర్‌షెల్డ్ దుర్వినియోగ పరుస్తున్నారని శ్రీ జోరిన్ ఆరోపించారు.

ఇట్లా తన్నపై సోవియట్ రష్యా విమర్శలు కొనసాగిస్తూ, తనను, సమితిని బలహీనపరచడానికి ప్రయత్నిస్తే తను రాజీనామా చేయవలసి వస్తుందని శ్రీ హామర్‌షెల్డ్ సూచనగా తెలియజేశారు.

కాంగోలో ఏర్పడిన క్లిష్టపరిస్థితి చర్చించేందుకు ఐక్యరాజ్యసమితి అత్యవసర ప్రత్యేక సమావేశం ఈ ఉదయం 6 గం. 20 నిముషాల (భారత కాలమానం ప్రకారం)కు ప్రారంభమైంది.

అమెరికా ప్రతినిధి జేమ్స్ వాడ్స్‌వర్త్, ఇటీవల కొత్తగా స్వాతంత్ర్యం పొందిన 15 ఆఫ్రికారాజ్యాలు కాంగో చర్చలలో పాల్గొనేందుకు వీలుగా, వాటిని తక్షణం సభ్యత్వ రాజ్యాలుగా చేర్చుకోడానికి గాను అసాధారణ చర్యగా మామూలు నిబంధనను మినహాయించాలని కోరారు.

సభ్యత్వంకోసం భద్రతామండలికి దరఖాస్తులు పెట్టుకుని, మండలి ఆమోదంపొందిన రాజ్యాలు - కాంగో, కామరూన్, టోగో, మాలీ, సూడ్లాసీ, సోమాలియా, మాలీ ఫ్రెంచి కాంగో, దహోమీ ఎగువ వోల్టా, సైగర్, ఐవరకోస్ట్, కామరూన్, చాడ్, సెంట్రల్ ఆఫ్రికన్ రిపబ్లిక్, సైప్రస్.

కాంగో పరిస్థితితో పాటు, ఈ కొత్తరాజ్యాలను చేర్చుకునే విషయం కూడా సమితి అత్యవసర ప్రత్యేక సమావేశం ఈ ఉదయం 6 గం. 20 నిముషాల (భారత కాలమానం ప్రకారం)కు ప్రారంభమైంది.

అమెరికా ప్రతినిధి జేమ్స్ వాడ్స్‌వర్త్, ఇటీవల కొత్తగా స్వాతంత్ర్యం పొందిన 15 ఆఫ్రికారాజ్యాలు కాంగో చర్చలలో పాల్గొనేందుకు వీలుగా, వాటిని తక్షణం సభ్యత్వ రాజ్యాలుగా చేర్చుకోడానికి గాను అసాధారణ చర్యగా మామూలు నిబంధనను మినహాయించాలని కోరారు.

సభ్యత్వంకోసం భద్రతామండలికి దరఖాస్తులు పెట్టుకుని, మండలి ఆమోదంపొందిన రాజ్యాలు - కాంగో, కామరూన్, టోగో, మాలీ, సూడ్లాసీ, సోమాలియా, మాలీ ఫ్రెంచి కాంగో, దహోమీ ఎగువ వోల్టా, సైగర్, ఐవరకోస్ట్, కామరూన్, చాడ్, సెంట్రల్ ఆఫ్రికన్ రిపబ్లిక్, సైప్రస్.

కాంగో పరిస్థితితో పాటు, ఈ కొత్తరాజ్యాలను చేర్చుకునే విషయం కూడా సమితి అత్యవసర ప్రత్యేక సమావేశం ఈ ఉదయం 6 గం. 20 నిముషాల (భారత కాలమానం ప్రకారం)కు ప్రారంభమైంది.

(4 వ పేజీ చూడుడు)

మంత్రివర్గంపై అవినీతి ఆరోపణ: శ్రీ పి. వి. జి. రాజు విచారం

తగాదాలు విస్మరించి కాంగ్రెస్ ఐకమత్యానికి కృషి చేయాలని విజ్ఞప్తి

విజయనగరం, సెప్టెంబరు 18: మంత్రివర్గంలో అవినీతి ఉన్నదంటూ తను చేసిన ప్రకటన అపార్థాలకు దారి తీసినందుకు, అసలు అటువంటి ప్రకటన తనకు ఆపాదించినందుకు శ్రీ పి. వి. జి. రాజు విచారం వెల్లడించారు.

ఆరోగ్య, వైద్య శాఖామంత్రి శ్రీ పి. వి. జి. రాజు ఈ క్రింది ప్రకటన చేస్తున్నారు:

ఈనెల 6 వ తేదీన నేను విజయనగరం వచ్చిన సందర్భంలో ప్రభుత్వంలో అవినీతి ఉన్నదని నేను అన్నట్లుగా పత్రికా ప్రతినిధులు వార్తలు పంపారు. ఇలాంటి ప్రకటనను నాకు ఆపాదించినందుకు చాలా విచారిస్తున్నాను. మామూలు పరిస్థితులలో అయితే, ఈ విషయం దర్యాప్తులకు, ఖండనలకు దారితీసేది కాని ప్రస్తుత రాష్ట్ర రాజకీయ వాతావరణం చెడుగా ఉన్నందున, దానిపై నా మిత్రులు అపార్థాలు చేసుకోడానికి కారణమైంది. అందుకు ఎంతైనా విచారిస్తున్నాను. కాంగ్రెసు గౌరవ ప్రతిష్ఠలను పరిరక్షించడమే నేటి ఆంధ్రప్రదేశ్ రాజకీయాల ప్రధాన లక్ష్యం.

ఈ మహత్తర వ్యవస్థ నిరించి నేను నా అభిప్రాయాన్ని సంపూర్ణంగా తెల్లం చేయాల్సిన సమయం ఆసన్నమైంది.

పార్టీలో హోదాగాని, పలుకుబడిగాని ఉన్న వ్యక్తులపై నాకు ఇష్టమున్న కారణా లేవీ లేకుండా నేను ప్రస్తుతం కావాల్సినది ఐకమత్యం. వ్యక్తిగత ప్రాధాన్యాన్ని విస్మరించి పార్టీ ఆదర్శాలకు బలం చేకూర్చాలి. ప్రజాస్వామ్య ఆచారాల ననుసరించి వ్యక్తుల మధ్యగల సంబంధాలను గౌరవించాలి. సామరస్య సాధనయేపరమలక్ష్యంకావాలని కాంగ్రెసు వ్యవస్థలోని పెద్దలు పాటుపడుతున్న విషయంతో నేను పూర్తిగా ఏకీభవిస్తూ, తగాదాను విరమించటానికి నేను సంసిద్ధంగా ఉన్నాను.

ఏమైనా సరే, మొత్తం దేశమంతటికీ చెందిన కాంగ్రెసు జాతీయవ్యవస్థనుండి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు సమస్యలను విడదీయటానికి వీలులేదు. అలా చేయకూడదు. అన్యోన్యతముందు పార్టీహోదాలను మర్చిపోవాలి. శ్రీ సంజీవరెడ్డిని ఒక వ్యక్తిగా విమర్శించాలని ప్రయత్నిస్తున్నారు. కానీ ఇది మొత్తం కాంగ్రెసు వ్యవస్థను విమర్శించడమే అవుతుంది.

న్యూఢిల్లీ, సెప్టెంబరు 15: అమెరికాలో ఎన్నికలు ఏవిధంగా నిర్వహించబడతాయో గమనించేందుకు ఎవరైనా పంపబడినందని అమెరికా ప్రభుత్వం భారత జాతీయ కాంగ్రెస్‌ను ఆహ్వానించింది.

సమితికి వచ్చే నాయకుల రక్షణ

8 వేల పోలీసు బలగం సమీకరణ

న్యూయార్క్, సెప్టెంబర్ 17: ఐక్యరాజ్యసమితి సమావేశాలలో పాల్గొనే నిమిత్తం ఇక్కడికి వస్తున్న సోవియట్ ప్రధాని శ్రీ కృశ్చేవ్‌కూ, తదితర వివిధదేశాల అగ్ర నాయకులకు రక్షణ కలిగించటంకోసం 8000 పోలీసు బలగం వినియోగించ బడుతోంది. ఇంత మంది పోలీసు బలగాన్ని ఇంతకుముందు ఎప్పుడూ ఇక్కడ కేంద్రీకరించటం జరుగలేదు.

శ్రీ కృశ్చేవ్, క్యూబా ప్రధాని శ్రీ ఫిడెల్ కాస్ట్రో, ప్రెసిడెంట్ నాసర్ అమీద ప్రజాభిప్రాయం వ్యతిరేకంగా ఉంది.

కమ్యూనిస్టు ప్రతినిధులు ఐక్యరాజ్యసమితి సమావేశ సందర్భంగా న్యూయార్క్‌లో దిగినప్పుడు వివిధమైన ఆయుధాలనూ తీసుకొని రావలదని ఆదేశాలు యివ్వబడినట్లు వాషింగ్టన్‌లోని విదేశీయ కార్యాలయ ప్రతినిధి ఒకరు తెలియచేశారు.

ఈ నిబంధన ఆయా దేశాల అధిపతులు అంగరక్షకులకుకూడా అనుమతిస్తుంది.

పశ్చిమాసియాలో సమితి సేనలు

ఉపసంహరిస్తే కల్లోలం తప్పదని హామర్‌షెల్డ్ హెచ్చరిక

న్యూయార్క్, సెప్టెంబర్ 17: పశ్చిమాసియాలోఉన్న ఐక్యరాజ్యసమితి అత్యవసరదళాల కార్యక్రమం బాహాటపాధారణ కార్యక్రమంగా మారాలని, ఇటీవలి పరిణామాలు సూచిస్తూ, కొత్త రాజ్యాల సభ్యత్వ దరఖాస్తులపై వెంటనే నిర్ణయం తీసుకోవాలని ఒక ప్రతిపాదన చేశారు.

కాంగో అన్యతీయుడు శ్రీ కసవుబు పంపిన ప్రతినిధి జోసెఫ్ కొంబొకో గత రాత్రి సమితి కార్యాలయం చేరుకున్నారు. అయితే లుమంబా ప్రతినిధి కాగాజ కూడా న్యూయార్క్ చేరినప్పటికీ ఆయన తన హోటల్ దాటి బయటకు రాడని తెలుస్తోంది.

ఈ కొత్తరాజ్యాల సభ్యత్వ దరఖాస్తులపై వోటుచేయాలని అందరికీ ఉంది కాని ఇందుకు సంబంధించిన కార్యక్రమాలు అమెరికా ప్రతినిధి కోరారు.

అవసరం లేకుండా కొత్త రాజ్యాలను సమితిలో చేర్చుకోవాలని, ఇంతకన్నా ముఖ్యమైనదేదీ లేదని, బ్రాజిల్ ప్రతినిధి సెర్గో ప్రెటియస్ వాలీ సూచిస్తూ, కొత్త రాజ్యాల సభ్యత్వ దరఖాస్తులపై వెంటనే నిర్ణయం తీసుకోవాలని ఒక ప్రతిపాదన చేశారు.

కాంగో అన్యతీయుడు శ్రీ కసవుబు పంపిన ప్రతినిధి జోసెఫ్ కొంబొకో గత రాత్రి సమితి కార్యాలయం చేరుకున్నారు. అయితే లుమంబా ప్రతినిధి కాగాజ కూడా న్యూయార్క్ చేరినప్పటికీ ఆయన తన హోటల్ దాటి బయటకు రాడని తెలుస్తోంది.

ఈ కొత్తరాజ్యాల సభ్యత్వ దరఖాస్తులపై వోటుచేయాలని అందరికీ ఉంది కాని ఇందుకు సంబంధించిన కార్యక్రమాలు అమెరికా ప్రతినిధి కోరారు.

చక్కెర ఎగుమతి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 17: 5000 టన్నుల పంచదారను ఎగుమతి చేయటానికి భారతప్రభుత్వం నేడు నిశ్చయించింది.

భారత పంచదార కర్మాగారాల సంఘం ఈ ఎగుమతులను నిర్వహిస్తుంది. ఇదికాక ప్రత్యేకంగా అమెరికాకు పంచదార ఎగుమతిచేసే విషయాన్ని కూడా ప్రభుత్వం ఆలోచిస్తున్నది.

ఊరేగింపుపై బాంబు ప్రయోగం

52 మందికి గాయాలు: 38 మంది ముస్లింలు అరెస్టు

ఆగ్రా, సెప్టెంబరు 18: గత రాత్రి ఇక్కడికి 35 మైళ్ళ దూరంలో వున్న షికోహాబాద్‌లో రామ్‌లీలా ఊరేగింపుపై బాంబు విసరిన కారణంగా 52 మంది గాయపడ్డారు. వీరిలో 4 గురికి తీవ్రగాయాలు తగిలాయని నేటి ఉదయం ఇక్కడి జిల్లా అధికారులకు వార్త లందాయి.

జుమ్మా మసీదు ముందుగా ఊరేగింపు పోతున్న సమయంలో బాంబు విసరబడినదని తెలుస్తున్నది. జిల్లా మేజస్ట్రేట్, పోలీసు సీనియర్ సూపరింటెండెంట్ వెంటనే అక్కడికి వెళ్ళారు.

మసీదు 'ఇమామ్'. స్థానిక పురపాలక సంఘంలోని రిమ్యూనిడు సభ్యుడు, కొందరు మసీదు ట్రస్టీలతోసహా 38 మందిని పోలీసులు అరెస్టు చేశారు.

బొగ్గు సరఫరా సమస్య

ఉన్నత స్థాయిన చర్చలు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 17: బొగ్గు ఎంతవరకూ దొరుకుతున్నది. ఆ బొగ్గును ఉక్కు కర్మాగారాలకూ తదితర యంత్రాగారాలకూ చేరవేయటానికి కావలసిన రవాణా సదుపాయాలు ఏమిటి అనే విషయంలో రైల్వే మంత్రి, ఉక్కు గనులు ఇంధనశాఖల మంత్రి ఒకరి నొకరు దుయ్యపట్టుకొని తమ వివాదాలు పరిష్కరించుకొని సామరస్య సహకార మార్గాన్వేషణ చేయటానికని నేడు సమావేశమయ్యారు.

నేడు జరిగిన ఈ ఉన్నత స్థాయి చర్చల ఫలితాలను లోపు మంత్రివర్గ సమావేశపు ముందు ఉంచుతారు.

బొగ్గు సరఫరా లేకపోయినందున గూడ్సుబండ్లూ, భిలాయిలలోని మూడవ బ్లాస్ట్‌ఫర్నేస్‌ల కార్యక్రమం నిలిచిపోయిందని తెలుస్తున్నది.

"లిమూరు, చిలుకూరు"

కంచెల గడ్డి కోసుకొనే హక్కు

నైజామ్‌వారి ప్రైవేట్ ఎస్టేటుకు చెందిన పై కంచెల గడ్డి 1960 సెప్టెంబరు 21 వ తేదీ బుధవారం ఉ॥ 11 గం॥ లకు మోతీగల్లీ యందలి మేనేజింగు కమిటీవారి ఆఫీసులో వేలం వేయబడును. (మేనేజింగ్ కమిటీ ఉత్తర్వు మేరకు)

సెక్రటరీ,
మేనేజింగ్ కమిటీ, హెచ్.ఇ.హెచ్. ది నైజామ్స్ ప్రైవేట్ ఎస్టేటు.

మా కాల్వలు విక్రయించుటకు పార్టు టైమ్ ఏజెంట్లు కావలెను. వివరములకు, ఉచితకాంప్లిమెంటు వ్రాయండి. Girson Knitting works, Ludhiana (99)

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ వర్క్స్ శాఖ, నెల్లూరు

పని పేరు: నెల్లూరు సబ్ జైలును, డిస్ట్రిక్టు జైలుగా మార్చుటకు గానూ బిల్డింగ్సు కట్టుట-నెల్లూరు

సూపరింటెండింగ్ ఇంజనీరు గారి ఆఫీసులో 25-10-60 వ పైపనిలయిల్ .యస్. ఫారములో సీల్డు టెండర్లు తీసుకొనబడును. 'ఏ' క్లాసు కంట్రాక్టర్ల వద్దనుండి.

టెండరు డాక్యుమెంట్ల ఖరీదు - రూ. 10-20 న.పై॥. టెండరు డాక్యుమెంట్లు కోరుటకు ఆఖరు తేదీ 18-10-60 టెండరు ధరావతు రుసుము రు. 10,000.

మీర్ జహీరుద్దీన్ అహమద్, సూపరింటెండింగ్ ఇంజనీరు, నెల్లూరు సర్కిల్, నెల్లూరు.

భారత ప్రభుత్వము

ఆహార, వ్యవసాయ, అమాత్య శాఖ

No. ST. I (P & D) 110262/59 A

రీజనల్ డైరెక్టర్ (ఫుడ్), దక్షిణప్రాంతము, మద్రాసువారు, హైదరాబాద్, కాండూరు, యాడ్‌గిరి, వరంగల్, గుల్బర్గాలోని సెంట్రల్ స్టోరేజి డిపోలలో నిల్వ వుండిన సుమారు 940 మణుగుల బియ్యమును బహిరంగ వేలములో 8-10-60 తేదీ ఉ॥ 11 గం॥లకు డిప్యూటీ డైరెక్టర్ (ఫుడ్), గ్రేస్ గేట్, సైఫాబాద్, హైదరాబాద్, వారి ఆఫీసులో విక్రయించెదరు. వేలము షరతులు, నిబంధనలు కావలసినవారు డిప్యూటీ డైరెక్టర్ (ఫుడ్), హైదరాబాద్ వారినుండి ఉచితముగా దరఖాస్తుపై పొందవచ్చును. DA 640 (12)/60

రష్యాలో భూకంపం

మాస్కో, సెప్టెంబరు 16: సోవియట్ మధ్య ఆసియాలోని తజకిస్తాన్‌లో స్టాలినాబాద్ ప్రాంతంలో నేడుదయం భూకంపం సంభవించింది. స్టాలినాబాద్ నగరంలో నష్టమేమీ జరిగినట్లు వార్తలు రాలేదు.

నందిగామ పంచాయితీ సమితి కార్యాలయము, నందిగామ

నోటీసు

నందిగామ పంచాయితీ సమితీ సమితి బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరుకు ఈ క్రింద కనబరచిన ఫర్నీచర్ కొరకుగాను టెండర్లు పంపగోరడమైనది.

1. టెండర్లు 4-10-60 వ తేదీ మ॥ 3 గం॥ల లోపల నందిగామ బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరుగారికి చేరునట్లు పంపవలెను.

2. టెండర్లుతోటు రు. 50/- ఎర్నెస్టు (Earnest) డిపాజిట్ మొత్తం నందిగామ పంచాయితీ సమితి పేరుకు జమకట్టి, దలారా జతపరుచవలెను.

3. టెండర్లు 4-10-60 వ తేదీన 4 గం॥లకు తెరువబడును.

4. టెండర్లును సీల్డు కవరులో పంపవలెను.

5. టెండర్లు నందిగామ పంచాయితీ సమితి కివ స్థాయీ సంఘము ఖాయపరచును.

ఎలిమెంటరీ స్కూళ్ళకుగాను కావలసిన

క్రమ సం.	పర్నీచరు వివరములు	సంఖ్య సుమారు
1.	కుర్చీలు చేతులు గలవి	40
2.	టేబులు 8½' × 2' × 2½' (డ్రాయరు ఒకటి)	26
3.	బ్లాక్ బోర్డులు 4' × 8' × 1''	41
4.	రికార్డు షెల్ఫులు 2' × 1½' × 1½'	26
5.	బెంచీలు 6' × 1' × 8''	114
6.	తాళములు (గాడ్రేజి మాడియం)	85
7.	గంటలు (రేలు పట్టాలు) 2' × 5'' × ½' (కడ్డీలతో)	21
8.	గడియారములు (WestClock)	82

పై పర్నీచరు చేరుకొక్కతో తయారు చేయవలెను. వస్తువులు నందిగామలో మా ఆఫీసుకు చేరునట్లు పంపవలెను.

టెండర్లు ఖాయమైన తరువాత కంట్రాక్టరు సెక్యూరిటీ డిపాజిట్లు కంట్రాక్టు మొత్తములో 4% కట్టవలెను. ప్లాండర్డు వకు సరికాని ఫర్నీచరు వాపసు చేయబడును. అన్ని అయిటములకు ఒకే టెండరు గాకుండా వేరు వేరుగానైన పంపుకొనవచ్చును.

బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు, నందిగామ.

దక్షిణ రైల్వే

నం: 15, 16 మద్రాసు-న్యూఢిల్లీ జి టి ఎక్స్‌ప్రెస్ రైలు బండ్లలో కొత్తగా 3-వ తరగతి స్లీపర్ కోచీలు ప్రవేశపెట్టబడును.

పైన తెలిపిన రైలుబండ్లలో 1960 అక్టోబరు 1-వ తేదీనుండి ఒక మూడవ తరగతి నిద్రించు వసతి గల కోచి ప్రవేశపెట్టబడును.

800 కిలోమీటర్లు (సుమారు 500 మైళ్ళు) అంతకు పైబడిన దూరము ప్రయాణము చేయు టిక్కెట్లు గల ప్రయాణీకులు మాత్రమే యీ కోచీలో ప్రయాణము చేయుటకు అనుమతింపబడుదురు. నిద్రించు వసతి కలిగించినందుకై అదనముగా రొట్టె ఛార్జీలు విధింపబడవు.

పై కోచీలో సీట్లు కావలసినవారు తమ ప్రయాణపు తేదీకి 10 రోజులు ముందునుండే మామూలు రిజర్వేషన్ ఛార్జీ 0-25 న॥ పైసలు చెల్లించి బండి బయలుదేరు స్టేషనులో అనగా మద్రాసు, న్యూఢిల్లీ యందును, రైలు అగు మధ్య స్టేషనులయందును, రిజర్వేషన్ చేయించుకొనవచ్చును. రైలు బయలు దేరే స్టేషనుకంటే 24 గంటల లోపుగా మధ్య స్టేషనులందు పై రిజర్వేషను దరఖాస్తులు అందుకొనబడవు. వారిలో ఖాళీగా వుంటే బర్తులు 800 కిలోమీటర్ల కంటే తక్కువ దూరము ప్రయాణము చేయువారికి వారి (ప్రయాణ ఛార్జీ వున్నతోటే) రాత్రి 1-టికి రు 8/- చొప్పున ఛార్జీ వసూలుపర్చి యివ్వబడును.

చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు.

దక్షిణ రైల్వే

టెండరు నోటీసు నెం. 68/CN/60

డిప్యూటీ చీఫ్ ఇంజనీరు (కన్‌స్ట్రక్షన్) దక్షిణ రైల్వే, ఎగ్మూరు, మద్రాసు-8 వారు యీ క్రింద వివరించిన పనులకు సీలువేసిన టెండర్లను 1960 అక్టోబరు నెల 8 వ తేదీ సోమవారం మ॥ 1 గం॥ వరకు దాఖలుచేయ గోరుచున్నారు.

పని పేరు	పనియొక్క సుమారు రొఖ విలువ	ధరావతు సొమ్ము	టెండరు ఫారం ఖరీదు	పని పూర్తి చేయవలసిన కాలం
పశ్చిమమార్గము జంటమార్గం చేయుట — తలమంచి - ముసునూరు మధ్యగల మార్గం విస్తరించుట - శ్రీ వెంకటేశ్వర పాలెం మధ్య రెండవ రైలు మార్గమువరకున్న ప్రస్తుతమున్న రైలుమార్గమును రీగ్రేడ్ చేయుటకున్నూ 21 గట్టి రాతి కంకర వస్తువు చేయుట.	రు. 40608/-	రు. 1015/-	రు. 10	2 నెలలు

పైన తెలిపిన విధముగా ధరావత్తుసొమ్మును ముందుగానే చీఫ్ క్యాషియర్, దక్షిణరైల్వే, పార్కుటౌన్, మద్రాసు-3 వారికి 1960 సెప్టెంబరు నెల 30వ తేదీ శుక్రవారము మ॥ 12 గం॥ లకు లేక అంతకు ముందుగా చెల్లించి, పొందిన రశీదును టెండరుకు తప్పక జతపర్చి పంపవలెను.

1960 అక్టోబరు నెల 8 తేదీ సోమవారం మ॥ 3 గం॥ లకు టెండర్లు తెరువబడును.

టెండరుతో కూడా తప్పక ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికేటు జతపర్చి పంపవలెను. ఇదివరకే పంపియున్నచో ఏపనికై పంపబడినదియు రెఫరెన్సు నెంబరుతోటి స్పష్టముగా తెలుపవలెను.

ఇతర వివరములు, టెండరు ఫారములు కావలసినవారు ఒక్కొక్క నెట్టు ఫారమునకు రు. 10/- చొప్పున చీఫ్ క్యాషియరు, దక్షిణ రైల్వే, పార్కుటౌన్, మద్రాసు-3., లేక దక్షిణ రైల్వేమీది యే స్టేషను మాస్టరుకు గాని, 1960 సెప్టెంబరు నెల 30 వ తేదీ శుక్రవారము మ॥ 12 గం॥ లలోగా చెల్లించి పొందిన రశీదు దాఖలుపర్చి డిప్యూటీ చీఫ్ ఇంజనీరు, (కన్‌స్ట్రక్షన్,) దక్షిణ రైల్వే, ఎగ్మూరు, మద్రాసు-8 వారి ఆఫీసునుండి పొందవచ్చును.

ఎగ్మూరు, మద్రాసు-8. 15-9-1960. } డిప్యూటీ చీఫ్ ఇంజనీరు, (కన్‌స్ట్రక్షన్)

క్రీడారంగం

మద్రాసులో చెస్ పోటీలు:

ముముపై ఆరన్ విజయం: రెండవ గేము ఫలితం

36 వ ఎత్తులో మంగోలియన్ విరమించవలసివచ్చిన స్థితి

మద్రాసు, సెప్టెంబరు 18: నిన్న నిక్కడ కార్పొరేషన్ క్రీడాంగణమందిరంలో పశ్చిమ ఆసియా మాండలిక పూర్వార్థ చతురంగపోటీల రెండవగేములో జాతీయ ఛాంపియన్ శ్రీ మాన్యువల్ ఆరన్ మంగోలియా ఛాంపియన్ సూరెన్ ముమూపై సర్వాధిపత్యం వహించగా విదేశీయుడు 36 వ ఎత్తులో తనంతతాను విరమించుకొనకతప్పలేదు.

మొన్న మొదటి గేమును ముమూ గెలుచుకొన్న విషయం పాఠకులకు ఇదితమే.

నిన్న రెండవ గేములో శ్రీఆరన్ తన ఎత్తులు వేయడానికి ఒకగంట 45 నిమిషాలు తీసుకొంటగా శ్రీముము ఒకగంట 80 నిమిషాలు తీసుకొన్నారు.

ఇప్పటికి ఉభయులూ చెరి ఒక పాయింటూ సంపాదించి వున్నారు. మరి రెండు గేములు ఆడవలసి వున్నది.

హైదరాబాద్ టేబుల్ టెన్నిస్

రామకృష్ణ, ప్రకాష్‌లవిజయం

హైదరాబాదు, సెప్టెం 17: జాతీయ టేబుల్ టెన్నిస్ రాజీ ఛాంపియన్, హైదరాబాద్ ఆటగాడు శ్రీ కె. రామకృష్ణ మొన్న నిక్కడ వై. ఎమ్. సి. ఏ రజతోత్సవం టేబుల్ టెన్నిస్ టోర్నమెంటులో సింగిల్స్ విభాగపు ప్రకాష్‌తో కలసి డబుల్స్ బరుపును గెలుచుకొన్నారు.

ఫైనల్సు ఫలితాలు దిగువ తెల్పబడినవి:

(మొదటపేర్కొన్నవారు గెలుపొందినట్లు.)

జూనియర్‌లకు ఒక్కొక్కరికి జరిగిన నది-షఫీల్ ఉల్ హుసన్: ఎ.వి. మోహనరావు 19-21, 21-15, 21-14, 21-12 పాయింట్లు.

పురుషులకు ఒక్కొక్కరికి జరిగినది. కె. రామకృష్ణ - [illegible] 21-17, 19-21, 10-21, 21-14, 21-16.

పురుషులకు ఇద్దరిద్దరికి జరిగినది. కె. రామకృష్ణ, ప్రకాష్: షఫీక్ ఆలీ, రణధీర్ రెడ్డి 22-02-21-18-21-19.

హైదరాబాద్‌లో క్రికెట్ పోటీలు

రైల్వే, మరికొన్ని టీములకు

హైదరాబాద్, సెప్టెంబరు 17: లాలా అమర్‌నాథ్ నాయకత్వంలో కలకంబైన్డ్ రైల్వే క్రికెట్ జట్టు వచ్చే వారంలో యిక్కడ ఉస్మానియా యూనివర్సిటీ జట్టుతోను, రాష్ట్ర క్రికెట్ జట్టుతోను పోటీ చేయబోతున్నది.

ఈ మ్యాచీల తేదీల వివరమిందే!

సెప్టెంబర్ 19, 20 - ఉస్మానియా యూనివర్సిటీ జట్టుతో, యూనివర్సిటీ గ్రౌండ్ లో.

సెప్టెంబర్ 22, 23, 24 - హైదరాబాద్ క్రికెట్ సంఘం ఎలెవెన్ జట్టుతో - సికిందరాబాద్ రైల్వే గ్రౌండ్స్‌లో.

జోన్స్‌కు మొదటి విజయం

ప్రపంచం బలియార్డ్స్ పోటీల ప్రారంభం

ఎడిన్‌బరో, సెప్టెంబరు 17: 1960వ సంవత్సరపు ప్రపంచం బిలియార్డ్సు ఛాంపియన్‌షిప్ పోటీలు నేడిక్కడ ప్రారంభంకాగా ప్రస్తుత ఛాంపియన్ శ్రీ విల్సన్ జోన్స్ (భారత్) మొదటి పోటీలో దక్షిణాఫ్రికా ఆటగాడు మాన్యువల్ ఫ్రాన్సిస్కోను 2040—819 పాయింట్లతో ఓడించి చేశారు.

శ్రీ జోన్స్ మొదటి అవకాశంలోనే వరుసగా 209 పాయింట్లు సాధించారు. చాలా రకాల దెబ్బలలో విశిష్ట ప్రతిభను ప్రదర్శించారు. బాల్ కంట్రోల్‌లో కూడా ఆయన ప్రజ్ఞ మిక్కిలి ప్రశంసనీయం.

సెమిఫైనల్సులో మోహన్ బగాన్

కలకత్తా ఫుట్ బాల్ పోటీలు

కలకత్తా, సెప్టెంబరు 17: నేడిక్కడ ఐ. ఎఫ్. ఏ. షీల్డ్ ఫుట్‌బాల్ పోటీలలో ప్రానికలిగ్ ఛాంపియనులు మోహన్‌బగన్, బొంబాయి హార్బర్డ్ లీగ్ లీగ్ ఛాంపియనులైన తాతా స్పోర్ట్స్‌క్లబ్‌ను 2-0 గోలులతో ఓడించి సెమిఫైనలులో అడుగుపెట్టారు. తాతా గోల్ కీపర్ నారాయణ్ విశేష ప్రతిభ ప్రదర్శించాడుకాని లేకపోతే ఇంకా గోలులు కావలసింది.

మోహన్‌బగన్, మరూర్ లకు సెమిఫైనలు పోటీ జరుగుతుంది.

డేలిస్‌కిప్ రెండు మ్యాచీలలో అమెరికా గెలుపు

షీఫీల్డ్ (ఓహియో), సెప్టెంబరు 16: అమెరికా నేడిక్కడ తిమ్మజేనిన్‌కప్ మండలం ఫైనలులో వెనిజులాతో ఆడి మొదటి రెండు సింగిల్స్‌ను గెలుచుకొన్నది.

బి. మాక్ (అమెరికా) మార్కాస్ గాంబస్‌ను (వెనిజులా) 6-1, 6-1, 6-0 గేములతో ఓడించగా టెర్నార్డ్ బార్టెజన్. ఇయోనిమెంటల్‌పై (వెనిజులా ఛాంపియన్) 6-0, 6-1, 6-1 గేములతో గెలుపొందాడు.

కాస్త్రో విమానం జప్తు చేస్తారా?

న్యూయార్కులో వదంతులు

న్యూయార్కు, సెప్టెంబరు 16:— క్యూబా ప్రధాని ఫిదెల్ కాస్త్రో సమితి సమావేశానికి ఇక్కడికి వచ్చినప్పుడు ఆయన ప్రయాణించే విమానాన్ని ఇక్కడి సుప్రీంకోర్టు ఉద్యోగులు జప్తు చేయవచ్చునని వదంతులు బయలు దేరాయి.

క్యూబా ప్రభుత్వం తనకు చాలా బాకీవున్నదని ఒక అడ్వర్టయిజింగు ఏజెన్సీ దావా వేసింది. దాని మీద టోర్టువారు క్యూబా విమానసంస్థకు చెందిన విమానాలనూ, ఇతర ఆస్తులనూ జప్తుచేయటానికి ఉత్తరువు చేశారు. ఆ ప్రకారం ఈమధ్య ఇక్కడి విమానాశ్రయంలో ఒకవిమానాన్ని జప్తు చేశారు. అట్లాగే కాస్త్రో వచ్చే విమానాన్ని కూడా జప్తు చేయవచ్చునని వదంతులు వ్యాపించాయి. కాస్త్రో ఇక్కడికి ఆదివారంనాడు రానున్నారు.

విష్ణుమూర్తి క్షేత్రంలో సుబ్రహ్మణ్యేశ్వరుని దురాక్రమణ

శివభక్తులపై వైష్ణవులదావా: దేవళ్లుకూడా సహజీవనం చేయలేరా అని మున్సిఫ్ ప్రశ్న

మధుర, సెప్టెంబర్ 17: "దేవతలు కూడా దురాక్రమణదారులేనా, ఇరువురు దేవుళ్లు సహజీవనం చేయలేరా" అని మధురజిల్లా మున్సిఫ్ శ్రీ జి. గోపాలస్వామి నేడు జరిగిన శివకేశవ భక్తులకు సంబంధించిన ఒక కేసు విచారణ సందర్భంలో ఆశ్చర్యం ప్రకటించారు.

కల్లాజగర్ అనే గ్రామం మధురకు 20 మైళ్ళ దూరంలో ఉంది; ఆ గ్రామానికి ప్రక్కనే 'అలగర్ మలై' అనే ఒక పర్వతం ఉంది. ఆ పర్వతి పాదాలవద్ద ఒక విష్ణ్వాలయం. ఈ ద్వివక్షేత్రం అనాదినుండీ వైష్ణవులకూ శైవులకు కూడా ప్రసిద్ధి వహించిన ప్రముఖ యాత్రాస్థలం. 'అలగరమలై' పర్వతం పైన 1500 అడుగుల ఎత్తుల నూపుర గంగా అనే జలముంది. ప్రతి సంవత్సరమూ తన వసంతోత్సవం చేసుకోవటానికి స్వామి పర్వతాన్ని అధిరోహిస్తాడు. స్వామికి దారిలో నాలుగు మజిలీలు ఉన్నాయ్. ఇదీ ఆ క్షేత్రం పరిస్థితి. అయితే ఇటీవల స్వామి తన మార్గాన్ని మార్చుకొని దగ్గిర దారిన రాకపోకలు సాగిస్తుండటంవల్ల మండపాల ప్రాశస్త్యం తీసివేసింది.

దాదాపు ఒక సంవత్సరం క్రితం ఆ మండపాలలో ఒక మండపంలో త్రిశూలాంకితమైన ఒక రాయి ప్రాధాన్యత పొందింది. త్రిశూలం సుబ్రహ్మణ్య స్వామివారి చిహ్నం. యాత్రికులు ఆరాధనార్థం ఆ మండపానికి విపరీతంగా రాసాగారు. కొందరు శైవభక్తులు మండప పునరుద్ధరణకు పూనుకున్నారు. ఇందులోకల్లాజగర్ దేవాలయ ధర్మకర్త ముఖ్యుడు.

ఈ విషయం వైష్ణవులలో సందేహాన్ని కలిగించింది. వైష్ణవసంపదఅయిన అలగర్ మలై అన్యాక్రాంతమై శైవ స్వాధీన మౌతున్నదే అనేబాధతో అధికారులకు అనేక మహజర్లుపంపారు. ఫలితం శూన్యం. అంతలో సుబ్రహ్మణ్య స్వామి 'కుంభాభిషేకానికి' శైవులు ప్రయత్నం సాగించటం ప్రారంభించగా గత్యంతరంలేక కుంభాభిషేకాన్ని తాత్కాలికంగా ఆపవలసిందని ఆజ్ఞ శించవలసిందిగా కోర్టులో అర్జీదాఖలు చేశారు.

వాద ప్రతివాదాలు జరిగాయి. పర్వతం మీద దేవుళ్లు దెబ్బతిన్నదని, అన్నారు. వైరా, పాలేరు, చెఱువులక్రింద కొన్ని వేల ఎకరాల పంట వున్నదనీ, చెఱువులలో నీరు తగినంతగా లేదనీ, ముందు కురవబోయే వర్షాలవల్ల పంట దక్కుతుందని ఆశిస్తున్నామనీ, అన్నారు.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య కేంద్రాన్ని రెండుకోట్లరూపాయలు అడిగితే ఒక కోటి ఇస్తామన్నారని, ప్రజల బాధా నివారణమే అధికారులుదృష్టిలో వుంచుకొని నిబంధనలుసడలించాలనీ అన్నారు. రస్తాలకు పనులు కలిపించాలని, తద్వారా చెఱువులను, కుంటలను బాగుచేయించాలని సూచించారు. పశుగ్రాసముకూడా అవసరమైనచోట్ల లభించేట్టు చేస్తామన్నారు.

పి. డబ్ల్యు. డి. మంత్రి శ్రీ అల్లూరి, దేవాదాయమంత్రి ప్రభుత్వము కోరత నివారణకు చేస్తున్న కృషిని గురించి చెప్పారు.

ప్రజాప్రతినిధులు శ్రీ బొమ్మకంటి సత్యనారాయణ, కోట పున్నయ్య, ఎం, పి; శ్రీమతి లక్ష్మీకాంతమ్మ, శ్రీ జె. కొండలరావు ప్రభృతులు కొన్ని సూచనలు చేసారు.

ముఖ్యమంత్రి, ఖమ్మంజిల్లాకు ప్రభుత్వము వలసినంత సహాయము చేయగలదని, ప్రజలలో భీతావహము అనవసరమని, ఇతరజిల్లాలలో పోలిస్తే ఖమ్మం పరిస్థితి బాగున్నదని అన్నారు.

పి. డబ్ల్యు. డి. మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు సూపరింటెండింగు ఇంజనీరు శ్రీ పి. చంద్రారావును చెఱువులక్రింద పంటల రక్షణకు అనువైన వర్షాలన్నీ తీసుకోవలసిందిగా కోరారు.

మైసూరు మంత్రి వర్గం మార్పు

త్వరలో నిర్ణయించాలని అధిష్ఠానవర్గానికి విజ్ఞప్తి

బెంగుళూర్, సెప్టెంబర్ 17: తాము కోరిన మంత్రివర్గ మార్పు విషయంపై త్వరలో నిర్ణయం చేయవలసిందిగా విజ్ఞప్తిచేస్తూ మైసూరు కాంగ్రెసు వ్యక్తిగత వర్గంవారు కాంగ్రెసు అధిష్ఠాన వర్గానికి తంతివార్తా సంపారని తెలిసింది.

"ఈ విషయమై అధిష్ఠాన వర్గం ఇంకా నిర్ణయము చేయలేదని భావిస్తున్నాము" అని ఈ వర్గం ప్రముఖ సభ్యుడు తెల్పారు.

ప్రధాని శ్రీ నెహ్రూ ఉపన్యాసంపై వ్యాఖ్యానించమని అడుగగా మైసూర్ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు, శ్రీ నిజలింగప్ప "నేను ప్రధాని అభిప్రాయంతో ఏకీభవిస్తాను. పార్టీలోని ముఖాతత్వాన్ని రూపుమాపాలనే విషయంలో ప్రతి ఒక్కరూ ప్రధానితో తప్పక ఏకీభవించాలి. ముఖాతత్వము కొనసాగితే మైసూరుకు హానికరమని నా నమ్మకము. దీన్ని సాధ్యమైనంత త్వరలో అంతమొందించటము మా విధి." అన్నారు. ఇంకా యిలా అన్నారు:

"సామరస్య సాధనకై ప్రయత్నించే వారిని ప్రశ్నించరాదు. ఈ ప్రయత్నం క్రొత్తదికాదు. సంవత్సరంనుండి జరుగుతున్నది. అయితే దురదృష్టవశాత్తు కొద్దిమంది సామరస్యానికి సుముఖులుగా లేరు. త్వరలో అభిప్రాయభేదాలు పరిష్కరింపబడుతవని భావిస్తాను." అన్నారు.

మంత్రివర్గం మార్పుకు ప్రధాని అంగీకరించలేదని ఆయన వుపన్యాసంవల్ల అర్థమవుతున్నది, అని పత్రికా విలేఖరులు తెలుపగా "నేను అలా అనుకోను. ఈ విషయం సాధారణంగా పేర్కొన్నారు" అని శ్రీ నిజలింగప్ప అన్నారు.

సాహస ప్రదర్శనకు రాష్ట్రపతి పతకం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 16: అద్భుతమైన సాహస కార్యాన్ని నిర్వహించినందుకు పత్తంకోటలోని రైల్వేశాఖకు చెందిన ఫోర్‌మాన్ శ్రీ లాల్ సింగ్‌కు రాష్ట్రపతి పతకం బహూకరించబడింది. రైల్వే వాగన్ల నుండి మందుగుండు సామాను దించే సమయంలో దానికి నిప్పు అంటుకున్నది. ఎంతో ప్రాణనష్టం, ఆస్తినష్టం కలిగినవి. కానీ ఆ సమయంలో శ్రీ లాల్ సింగ్ ప్రమాదాన్ని చురకుచేయక, ముందుకు దూకి, మంటల నార్పడానికి ఉద్యుక్తుడయ్యాడు. ఇదిచూసి, మిగిలినవారు కూడా అతనికి సహాయపడ్డారు. ప్రభుత్వ ఆస్తులు నష్టపడకుండా శ్రీ లాల్ సింగ్ ఆదుకున్నాడు.

జిల్లాలలో వెంటనే ప్రారంభం కావలసిన పనుల పరిశీలన

రెవెన్యూ బోర్డు సభ్యుడు, ఇంజనీరు పర్యటిస్తారని ముఖ్యమంత్రి ప్రకటన

హైదరాబాదు, సెప్టెంబరు 17: ప్రతి జిల్లాలోను వెంటనే ప్రారంభించవలసిన పనులను గురించి విచారించేందుకు ఒక రెవిన్యూ బోర్డు సభ్యుడు, ఒక ప్రధాన ఇంజనీరు వస్తారని, కొరత పరిస్థితులను తట్టుకునేందుకు తగు చర్యలు ప్రభుత్వం తీసుకుంటోందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరం సంజీవయ్య నిన్న ఖమ్మంలో జరిగిన అధికార, అనధికార ప్రముఖుల సభలో చెప్పారు.

కలక్టరు కార్యాలయములో జరిగిన సభకు పి. డబ్ల్యు. డి. మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజు, దేవాదాయ శాఖా మంత్రి శ్రీ కల్లూరి చంద్రమౌళి, రెవిన్యూబోర్డు సభ్యులు శ్రీ కె. ఎమ్. ఉన్నితన్, ఎస్. ఎ. అయ్యంగార్, కలక్టరు శ్రీ జయసింహ, జిల్లాపరిషత్తు అధ్యక్షులు శ్రీ జలగం వెంగళరావు, జిల్లాకాంగ్రెసు అధ్యక్షులు శ్రీ నీలం సిద్ధారెడ్డి, శాసనసభ్యులు శ్రీ బొమ్మకంటి సత్యనారాయణ, శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ, శ్రీ జె. కొండలరావు, శ్రీ కోటమర్రి వెంకటప్పయ్య, శ్రీ కోరి పాక కృష్ణారావు ప్రభృతులు హాజరు అయ్యారు.

కలక్టరు మాట్లాడుతూ ప్రభుత్వము కొరత ప్రాంతాలకుగాను రు 8 లక్షలు మంజూరు చేసిందని, 90 వేల ఎకరాలలోని 30 వేల ఎకరాలలో వేరుశనగ-వర్షాభావమువల్ల - పంట పండ్యలేదని, మిరపకాయల్ల దెబ్బతిన్నదని, అన్నారు. వైరా, పాలేరు, చెఱువులక్రింద కొన్ని వేల ఎకరాల పంట వున్నదనీ, చెఱువులలో నీరు తగినంతగా లేదనీ, ముందు కురవబోయే వర్షాలవల్ల పంట దక్కుతుందని ఆశిస్తున్నామనీ, అన్నారు.

పి. డబ్ల్యు. డి. మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు సూపరింటెండింగు ఇంజనీరు శ్రీ పి. చంద్రారావును చెఱువులక్రింద పంటల రక్షణకు అనువైన వర్షాలన్నీ తీసుకోవలసిందిగా కోరారు.

ఆకాశవాణి

తెలుగులో వార్తలు — ఉ॥ 7; మ॥ 1-50; సా॥ 7.
అంగ్లంలో వార్తలు — ఉ॥ 8; మ॥ 1-30; రా॥ 9]

మంగళవారం సెప్టెంబరు 20:

హైదరాబాదు-(ఎ)
(405.4 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాత 6-40 భక్తి రంజని 7-15 విజయవాడ వలె 7-45 సంగీత శిక్షణ 8-15 హిందీ వా. 8-30 సితార్ వాద్యము.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం 1-00 సితార్ వాద్యము 1-15 వి. హెచ్ సత్యనారాయణ్: గీత్, భజన్ 1-30 వాద్యగోష్ఠి 2-00 బి వలె 2-10 ఉర్దూ వా. 2-30 బి వలె.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వా. 6-15 కన్నడ శ్రోతలకు 7-15 మరాఠీ శ్రోతలకు 7-30 సాహిత్య నందిని 7-45 శ్రోతల ఉత్తరాలకు జవాబులు (ఉర్దూ) 7-50 ప్రసంగం (ఉర్దూ) 8-00 శ్రోతలు కోరిన పాటలు 8-30 సితార్ వాద్యము 8-45 ఆర్. జి. హనోనావర్: ఖయాల్ రాగిణి 9-15 ఉర్దూ వా. 9-30 ఢిల్లీ వలె 9-50 ఆర్. జి. హనోనావర్: ఖయాల్ ఆభోగి 10-15 సితార్ వాద్యము 10-30 ప్రసార సమాప్తి.

హైదరాబాదు-(బి)

ఉ॥ 6-30 ఎ వలె.

మ. 12-30 ఎ వలె 2-00 ఎ. ఆర్. వెంకటరామన్.

సా॥ 6-00 ఎ వలె 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 ఎ వలె 7-45 ఎ. ఆర్. వెంకటరామన్ 8-00 ఎ వలె 9-15 ఎ. ఆర్. వెంకటరామన్ 9-30 వారికథా కాలక్షేపం 10-30 ప్రసార సమాప్తి.

విజయవాడ

(857.1 మీటర్లు)

ఉ॥ 6-30 సుభోదయం 6-40 భక్తి రంజని: 7-15 రుద్రరాజు సుబ్బరాజు 7-45 సంగీత శిక్షణ 8-15 హిందీ వా.

మ॥ 12-30 (హైదరాబాద్ నుండి) రిలే) 1-0 పేరంటము. 1-30 లలిత సంగీతం.

సా॥ 6-0 స్థానిక ప్రకటనలు 6-5 ప్రాంతీయ వా. 6-15 (గ్రామస్థుల కార్యక్రమము 7-30 (హైదరాబాద్ నుండి రిలే) 7-45 బొమ్మగిలెల పాటలు 8-0 రుద్రరాజు సుబ్బరాజు 8-30 కల్పలతి 9-15 అపురూప కీర్తనలు 10-30 ప్రసారసమాప్తి.

మద్రాస్ (ఎ)

(416.7 మీటర్లు)

ఉ॥ 6-55 మంగళగానం 7-15 శ్రీ. వా. 7-30 సి. ఎస్. బాలసుబ్రహ్మణ్య అయ్యర్: వయొలిన్ 8 మధురగీతం.

మ॥ 1 భజనకీర్తనలు 1-15 వాద్యగోష్ఠి 1-30 గానమంజరి 1-40 సి. వా. 1-50 గీతమంజరి 2 శ. వా.

సా॥ 5-30 సి. జి. నిత్యానందం, సి. జి. సదానందం 6-05 ప్రాంతీయ కేంద్రగళ్ 6-15 (తిరుచ్చినుండి రిలే) 7-15 శ. వా. 7-30 చిత్రగానం 7-45 తిరుచ్చి వలె 9 సంగీతమాల 9-15 నాటిక (హిందీ) 9-30 తిరుచ్చి వలె 10 సంగీతామృతం 10-30 ప్రసారసమాప్తి.

మద్రాస్ (బి)

(211.8 మీటర్లు)

ఉ॥ 6-55 ఎ వలె 7-15 సంగీత మంజరి 7-30 ఎ వలె.

మ॥ 12 కార్మికుల కార్యక్రమము (తమిళము) 1 ఎ వలె 1-40 గానమంజరి 2 మధురగీతం.

సా॥ 5-30 పాశ్చాత్యసంగీతమంజరి 5-50 స్థానిక ప్రకటనలు 6-05 ఎ వలె 6-20 ఎస్. సురభి 7-15 గోటువాద్యం 7-30 ప్రసంగము (తమిళము) 7-45 ఎ వలె 9-15 నాటిక (తమిళము) 10-10 వీణ 10-30 ప్రసారసమాప్తి.

ఐ. ఎ. ఎస్. అభ్యర్థుల శిక్షణా తరగతులు

సంజీవయ్య ప్రశంస

హైదరాబాద్, సెప్టెంబర్ 17:— ఐ. ఎ. ఎస్., తక్కిన అనుబంధ పోటీ పరీక్షలలో పాల్గొనే అభ్యర్థులకు శిక్షణా తరగతుల నేర్పాటు చేసినందుకు ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య ఉస్మానియా పట్టభద్రుల సంఘం ప్రశంసించారు.

పై సంఘం పాంచవర్షిక సమావేశానికి పారంభోత్సవం జరుపుతూ ముఖ్యమంత్రి యిలా అన్నారు:

"అఖిల భారత స్థాయిలో జరిగే ఐ. ఎ. ఎస్. తక్కిన పోటీ పరీక్షలలో కొద్దిమంది మాత్రమే ఉత్తీర్ణులవుతున్నారు. గనుక ఈ శిక్షణా తరగతులు చాలా సహాయపడగలవు. 'మద్రాస్ విశ్వవిద్యాలయ క్లబ్' మాదిరి ఉస్మానియ విద్యార్థులకు 'క్లబ్' ను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించటం మెచ్చుకోదగిన విషయం. ఈ సంఘం ఉపయోగకరమైన పనులను ఉత్సాహంతో చేస్తుందని విశ్వసిస్తున్నాను."

హైదరా

ఇటీవల ఢిల్లీలో జాతీయ అభివృద్ధిమండలి సమావేశంలో పాల్గొన్న ముఖ్యమంత్రులు, తదితరులు, దేశీయవ్యవహారాలమంత్రి శ్రీ పంత్‌ను కలుసుకున్నప్పటి చిత్రం.

కృష్ణా, గోదావరీ జలాల పంపిణీ

మైసూరుప్రభుత్వ తీర్మానానికి శాసనసభ ఆమోదం

బెంగుళూరు, సెప్టెంబరు 17: రాష్ట్రీ పునర్వ్యవస్థీకరణ ఫలితంగా ఏర్పడిన రాష్ట్రాలకు న్యాయసమ్మతమైన పద్ధతుల ద్వారా కృష్ణా గోదావరిజలాల పంపిణీ జరిగితీరాలని నేడు మైసూరు రాష్ట్ర శాసనసభలో సభ్యులు పట్టుబట్టారు.

ఈ రెండు నదీజలాల పంపిణీ తీర్మానానికి చేసిన సవరణలను శాసనసభ ఆమోదించింది.

[కృష్ణాజలాల పంపిణీ కేంద్రానికి మైసూరుప్రభుత్వం చేసిన విజ్ఞప్తుల పాఠాన్ని ఈ నెల 16 వ తేదీ పత్రికలో ప్రచురించాము—సం.]

ఆంధ్రలో గృహ నిర్మాణ పథకాలు

కేంద్రం నుంచి 17 లక్షలు సహాయం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 16: ద్వితీయ ప్రణాళిక క్రింద ఈ సంవత్సరం గృహనిర్మాణ పథకాలకు 176 లక్షలు ఆంధ్రప్రదేశ్‌కు, 110 లక్షలు మైసూరుకు కేంద్ర ప్రభుత్వం ఇస్తుంది. ఇందులో కొంత ఋణంగాను, కొంత ఉచితంగాను లభిస్తుంది.

రాజధానిలోనే లుముంబా అజ్ఞాతవాసం

ఆయన అరెస్టుకు సమితి అడ్డుపడుతున్నదని కసవూబూ ఫిరాదు

లియోపాల్డ్‌విల్లే, సెప్టెంబరు17: కాంగో ప్రధాని శ్రీ పాట్రిస్ లుముంబా రాజధానివిడిచి ఎక్కడికీ వెళ్ళలేదనీ, ఇక్కడే ఎక్కడో అజ్ఞాతంగావున్నారనీ విశ్వసనీయ వర్గాలద్వారా తెలిసింది.

బహుశా గినీ రాయబారి కార్యాలయంలో ఆయన తలదాచుకొని వుండవచ్చునని అంటున్నారు.

శ్రీ లుముంబా ప్రధానమంత్రి అధికార నివాసంనుంచి నిన్న 'అంతర్ధాన' మైన తర్వాత ఆయనసంగరించి ఇక్కడ అనేక వదంతులు వ్యాపించాయి. ఆయనను చంపివేశారనే పుకారు కూడా పుట్టింది కాని అవన్నీ అబద్ధాలని తేలిపోయింది.

శ్రీ లుముంబా కడపటిసారి నలుగురికి కనిపించింది నిన్న మధ్యాహ్నం ఘనా రాయబారితో కాఫీ వెడుతూ, ఆ రాయబారి ఆయనకు కాబోయిన మిత్రుడు. శ్రీ లుముంబా, భార్య, ముగ్గురు పిల్లలూ గతరాత్రి సమితి ప్రతినిధి శ్రీ రాజేశ్వరదయాళ్‌ని తమకు ఆశ్రయం కావాలని అర్థించారు. వారికి ఆశ్రయ మివ్వబడింది.

ఘనా రాయబారి కార్యాలయ సిబ్బందిలోని ఒకరు ఇవ్వాళ ఇట్లా చెప్పారు: శ్రీ లుముంబా ఒక చోట రహస్యంగా వున్నారు. సమితికి చెందిన ఘనా, గినీ, మొరాకో సేనలవారిని రక్షిస్తున్నాయి. నిన్నరాత్రి ఆయన ఘనా రాయబారి కార్యాలయంలో గడిపారు. ఇంతకుముందే నేను ఆయనను చూశాను. పంచప్రాణాలతో సురక్షితంగా వున్నారని గట్టిగా చెప్పగలను.

మామూలుగా విశ్వసనీయులని ఎంచబడే మరొకరు, ఇట్లా అన్నారు: 'బహుశా ఇప్పుడు శ్రీ లుముంబా అధ్యక్షుడు కసవూబూతో మాట్లాడుతూ వుండివుంటారు.'

ఇది ఇట్లావుండగా అధ్యక్షుడు కసవూబూ శ్రీ లుముంబాను అరెస్టు చేయకుండా ఇక్కడి సమితి ప్రతినిధులు అడ్డుపడుతున్నారని సమితి ప్రధాన కార్యదర్శికి ఒకఫిర్యాదు పంపారు.

పోతే, కాంగో పార్లమెంటు ఉభయసభల సమావేశం ఒకటి రేపు ఏర్పాటు చేయబడింది. 'చాలా ముఖ్యమైన వ్యవహారాలు' ఆలోచించాలనీ, కనుక సభ్యులు యావన్మందీ రావాలనీ ప్రకటించారు.

రష్యా, చెకోస్లవేకియా రాయబారులు తమ సిబ్బందితోసహా ఇవ్వాళ ఇక్కడినుంచి స్వదేశాలకు వెళ్ళిపోయారు. వీరు వెంటనే ఈ దేశం విడిచిపోవాలని, అధికారం అంతా తనచేతుల్లో వున్నదని చెబుతున్న మొబూటో ఉత్తరువుచేసిన సంగతి తెలిసిందే.

అధ్యక్షుడు కసవూబూ ప్రోద్బలంతో జోసెఫ్ ఇలియో ఏర్పరచిన ప్రభుత్వమే ఇప్పుడు కాంగోను ఏలుతున్నదని, ఆ ప్రభుత్వంలో విదేశాంగమంత్రి అయిన శ్రీ జస్టిన్ బొంబోకో ఇవ్వాళ్ళి న్యూయార్కులో ప్రకటించారు. ఈ విషయమై శ్రీ కసవూబూ వద్దనుంచి ఇంతకుముందే తమకు వర్తమానం వచ్చిందని ఆయన అన్నారు. ప్రధాన మంత్రి నివాసభవనం నిన్నటినే ఖాళీ అయిందనీ, త్వరలో నే శ్రీ ఇలియో అందులో ప్రవేశిస్తారనీ, ఇతర మంత్రుల విషయంలో కూడా ఇట్లాగే జరుగుతుందనీ శ్రీ కసవూబూ తెలిపారట.

ఆంధ్రలో కుటుంబ నియంత్రణ సంఘం

హైదరాబాద్, సెప్టెంబరు 17: 1961 జనవరిలో హైదరాబాద్ లోనూ మేళము జరుపుటకు అఖిలభారత కుటుంబ నియంత్రణ సంస్థను ఆహ్వానించాలని ఆంధ్రప్రదేశ్ కుటుంబ నియంత్రణ సంఘం నిశ్చయించింది.

వచ్చే సంవత్సరానికి పైసంఘం అధ్యక్షులుగా (ఆంధ్ర) శ్రీమతి ప్రేమలతా గుప్త తిరిగి ఎన్నికయ్యారు.

పడవ ప్రమాదాల నివారణ ఏర్పాట్లు

తంగెడ ప్రమాద విచారణసంఘం సిఫార్సులకు ప్రభుత్వామోదం

హైదరాబాదు, సెప్టెంబరు 17:— కృష్ణానది పడవ ప్రమాదవిచారణ సంఘం వారి నివేదికపై రాష్ట్రప్రభుత్వం నేడు తన నిర్ణయాలను ప్రకటించింది.

విచారణ సంఘం వారి సిఫార్సులలో కొన్నిటిని రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించింది. ఈసంఘానికి శ్రీ మేదూరి నాగేశ్వరరావు అధ్యక్షులు. శ్రీ బాబిలాల్ గోపాలకృష్ణయ్య (శ్రీ పి. చంద్రరావు) ఇందులో సభ్యులు. తంగెడవద్ద జరిగిన పడవప్రమాద సందర్భంగా ఈ విచారణ సంఘం నియమించబడింది.

ప్రభుత్వ నిర్ణయాలు ఈ విధంగా ఉన్నాయి.

ఏవిధమైన మినహాయింపూ లేకుండా అన్నిరకాల పడవలూ రిజిస్టరుఅయి లైసెన్సులు పొందితీరాలి. ఇదివరకు ఇచ్చిన మినహాయింపులను రద్దుచేయటానికి తగినచర్యలు తీసుకోబడతాయి. ప్రతిజిల్లాలోని ఉత్సవాలకూ సంతలకూ రేవులకూ సంబంధించిన అన్ని వివరాలనూ సేకరించి ఒక పట్టిక తయారు చేయాలి. ప్రతి రేవులోనూ ప్రయాణీకుల రద్దీని అదుపుచేయటంకోరకు ఆదనపు పోలీసు బందోబస్తును వినియోగించటానికి వీలుగా తగిన ఉత్తరువులు జిల్లాపోలీసు అధికారులకూ వారిక్రింది ఉద్యోగులకూ పంపించాలి.

పడవలలో ప్రయాణం చేసే ప్రయాణీకు లందరికీ టిక్కెట్లు ముందుగానే ఇవ్వాలి. ఈనిబంధనను పడవలవేలంపాట షరతులలో పొందుపరచాలి. కనీసం ఉత్సవ సమయంలో అన్నా రేవు ప్రయాణీకుల కొరకు వెదురు బొంగులతో అవరోధ మార్గాలు నిర్మించాలి. ఈ అవరోధాలను ఉత్సవ సంఘంవారు నిర్మించాలి. పోలీసులు కాపలా కాయాలి.

ప్రస్తుతం ఉన్న నిబంధనల ననుసరించి పడవల వాహకశక్తి మొదలైన వాటినినిర్ణయించి లైసెన్సులుఇచ్చే అధికారం రహదారుల డివిజనల్ ఇంజనీరుకు ఇవ్వాలనే సూచనపై ప్రభుత్వం తగు చర్య తీసుకుంటుంది. సమగ్ర నిబంధనావళిని తయారుచేసేటప్పుడు ఈసూచనను దృష్టిలో ఉంచుకుంటుంది. పడవవాహకశక్తిని సూచించే విధంగా తెలుపు రంగులోకానీ, పలుపు రంగులో కానీ ఒక అడుగు మందాన ప్రతిపడవపైనా ఒక గీత ఉండాలి. అంతకు మించిన బరువు ఆ పడవలోకి ఎక్కించరాదు.

తాపీల్దారుగానీ, జిల్లా పరిషత్కార్యదర్శిగానీ, బ్లాక్ డెవలప్‌మెంటు అధికారిగా ప్రతి ఆర్థిక సంవత్సరానికీ బల్లకట్టువేలంపాటలను నిర్వహించాలి.

అనుమతిపొందనిదే లైసెన్సులు మార్పుకొనటాన్ని నిషేధించాలి యీ నిబంధనను వేలంపాట షరతులలో ఉల్లేఖించాలి.

రాష్ట్ర వ్యాప్తంగా బల్లకట్టుల విషయంలోనూ నావా రవాణా విషయంలోనూ ఒకే నిబంధనావళి ఉండాల్సిన అవసరాన్ని ప్రభుత్వం గుర్తించింది. ఇలాంటి నిబంధనావళి తయారయ్యేలోపున తెలంగాణా ప్రాంతంలో నిబంధనలను ఆంధ్రప్రాంత నిబంధనల కనుగుణంగా తీర్చి దిద్దటానికి అనువైన ఆదేశాలు ఇవ్వబడుతాయి.

పి. టి. ఐ. విలేఖరి ఇలా వ్రాస్తున్నారు.

పోలీసువారి ఉత్తరువులను తృణీకరించి పడవలలో ప్రవేశించే సమర్థ కారకులైన ప్రయాణీకులను అరెస్టు చేసే అధికారం పోలీసువారికి ఇవ్వబడలేదని నుంటూరు జిల్లా తంగెడవద్ద కృష్ణానదిలో జరిగిన పడవ ప్రమాద సందర్భంగా నియమింపబడిన త్రిసభ్య విచారణసంఘం ప్రభుత్వానికి సిఫార్సు చేసింది.

ఈ సిఫార్సును పరిశీలించడానికి ప్రభుత్వం అంగీకరించింది.

సాంకేతికుల అభిప్రాయం ప్రకారం ప్రమాదానికి లోనైన పడవ వాహకశక్తి 18 ప్రయాణీకులేనని, అయితే అందులో 111 మంది ప్రయాణంచేశారనీ, వాహకశక్తిని సూచించే రేఖ పడవ బయలుదేరటానికి ముందుగానే నీటిలో మునిగిపోయిందనీ, అందువల్ల ప్రమాదం ప్రయాణ ప్రారంభదశలోనే ప్రారంభమైనదనీ ఈ ఉపసంఘం తన నివేదికలో వివరించింది.

మూడు సంవత్సరాల తరువాత ఆవిరియంత్రాలతోనూ, మోటారు తోనూ నడిచే ప్రయాణికుల సరుకుల ఓడలను ప్రయోగాత్మకంగా జాతీయం చేయాలనే సంఘ నివేదికను పరిశీలించటానికి ప్రభుత్వం అంగీకరించింది.

అన్నిరకాల పడవలనూ జాతీయం చేయటంఆర్థికదృష్ట్యా కానీ, తదితరత్రాగానీ వాంఛనీయంకాదనీ, సాధ్యమూ కాదనీ ఈసంఘం అభిప్రాయ పడింది.

నావా యాననిబంధనావళిని చిన్న పుస్తకంగా ప్రచురించి దానికి సంబంధించిన వారందరికీ పంపాలనే సిఫార్సును ప్రభుత్వం అంగీకరించింది.

వ్యక్తుల అధీనంలోఉన్న అన్నిబల్లకట్టులనూ, డింగీలనూ నిషేధించాలనే సిఫార్సును ప్రభుత్వం పరిశీలిస్తూ ఉంది.

నదీయాన అర్హతను సూచించే పత్రాలను డివిజనల్ ఇంజనీరు సంవత్సరానికొక పర్యాయం పడవలను పరీక్షించి జారీచేయాలనీ, అలాంటి యోగ్యతాపత్రం పొందని పడవలు ప్రయాణీకులను చేరవేయకుండా నిషేధించాలనీ సంఘంచేసిన సిఫార్సును ప్రభుత్వం అంగీకరించింది.

ఉత్సవ సమయ ప్రయాణికుల సౌకర్యార్థం దేవాదాయ ధర్మాదాయ శాఖవారే తమ పడవలను వినియోగించాలనే సూచన ఆర్థిక దృష్ట్యా సమర్థనీయం కాదని ప్రభుత్వం భావించింది. అయితే ఉత్సవ సమయాలలో దేవాదాయ శాఖ ద్వారా అదనపు పడవలను ప్రభుత్వమే సమకూర్చటంగానీ, లేక ఆయా సందర్భాలలోని రద్దీకి అనుగుణంగా సరిగొన్న పడవలకు తాత్కాలిక అనుమతులను జారీ చేయటంగానీ చేయవచ్చునని ప్రభుత్వం అభిప్రాయపడింది.

మంత్రివర్గం మార్పు ప్రజాస్వామ్యానికిదెబ్బ

ఐక్యసంఘటన చర్యలపై అల్లూరి విమర్శ

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబరు17: పబ్లిక్ వర్క్స్ మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు నిన్న ఖమ్మములో జరిగిన బ్రహ్మాండమైన బహిరంగ సభలో మాట్లాడుతూ ఐక్య సంఘటనను 'గోముఖ వ్యాఘ్రము'తో పోల్చారు. సభకు శ్రీ బొమ్మకంటి సత్యనారాయణరావు అధ్యక్షత వహించారు.

శ్రీ సత్యనారాయణరాజు ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పడిన కొరత పరిస్థితులను వివరిస్తూ, ఇట్టి దుస్థితిలో ప్రభుత్వాన్ని బలహీనపర్చే కాంగ్రెసువాదులను, ఐక్యసంఘటన పేరిట ఏర్పడిన వర్గాన్ని నిశితంగా విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ శ్రీ సంజీవయ్య నాయకత్వంక్రింద చేస్తున్న అభివృద్ధిని ప్రశంసిస్తూ, అట్టిమంత్రివర్గాన్ని, దానితో సహకరించే ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుని కుతంత్రాలకూ జరుగుతూన్న యత్నాలనుఖండిస్తూ, ప్రజలను అటువంటి పని జరుగకుండా, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలనివిన్నవించారు. మూడింట రెండుపాళ్ళకన్నా హెచ్చు మెజారిటీ ఎన్నికన ఎన్నికల సంఘాన్ని కాంగ్రెసు అధ్యక్షులు రద్దుచెయ్యడము ఫాసిజం కన్నా పరమాపాయకరమైన చర్య అని దానికదే సాత్త్వికం అని అన్నారు. ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు చేసిన అపరాధం ముఖ్యమంత్రిని బలపర్చటమేనని, ఇతర రాష్ట్రాల్లో ప్రదేశ్ కాంగ్రెసుకు, ముఖ్యమంత్రులకు సరియైనస్థితిలేకపోతే, ఇక్కడ సహకారము వుంచుతూ చిచ్చు పెట్టడానికి ఐక్యసంఘటన నాయకులు, వారిని బలపర్చే పెద్దలు, యత్నిస్తున్నారని ఆరోపించారు." నెన్నారెడ్డి ఒక వర్గాన్ని సృష్టించడానికి ప్రయత్నిస్తే తిరిమి వేపిన కాంగ్రెసు అధ్యక్షులు, ముగ్గురు మంత్రులు పోటీ సంస్థను పెట్టి వ్యవహరిస్తూంటే, ఎందుకు చర్య తీసుకోరు?" అని ప్రశ్నించారు.

ఎనిమిది మూసాలు హరిజన ముఖ్యమంత్రిని సహించలేని ఆంధ్రజాతికి ఇంతకన్నా కళంకము కొంకటి వుందని, గోముఖ వ్యాఘ్రముగా సంచరిస్తున్న ఐక్యసంఘటనపై తీవ్ర చర్య తీసుకొని ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలనీ, అన్నారు. రాష్ట్ర శాసనసభా కాంగ్రెసుపక్ష నాయకత్వము లో కాంగ్రెసు అధిష్ఠానవర్గము మార్పుకోరడము లేదని, ప్రభుత్వానికి, ప్రదేశ్ కాంగ్రెసుకు వ్యతిరేకము కలిగించే వారికి ప్రజలు బుద్ధిచెప్పాలని అన్నారు. ప్రజాస్వామ్య వ్యతిరేక శక్తులను తరిమివేయవలసిన శ్రీ అల్లూరి చెప్పారు.

శ్రీ బొమ్మకంటి సత్యనారాయణ, శ్రీమతి లక్ష్మీకాంతమ్మ, శ్రీ నంబూరి శ్రీనివాసరావు, శ్రీ పొట్లూరి సుందరం మంత్రివర్గాన్ని, ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుని కడిలించే యత్నాలను తీవ్రంగా ఖండించారు.

మంత్రి శ్రీ కల్లూరి చంద్రమౌళి ఐక్యసంఘటన చేస్తున్న కార్యక్రమము మహాద్రోహం," అన్నారు. సంఘటనలో వున్న మంత్రుల వ్యవహారము ఇంట్లో తిని, ఇంటి వాపాలు పెక్కిపెడుతూన్న వారి చందానవున్నా దన్నారు.

అనంతరము ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో ఏర్పడిన దుర్భిక్షమును ఎదుర్కొనుటకు ప్రజలు, ప్రభుత్వము కలిసి పని చేయాలన్నారు. అందుకు ప్రభుత్వము చేస్తున్న కార్యక్రమాలను వివరించారు.

కాంగ్రెసులో వున్నామంటూ ఐక్యసంఘటనను స్థాపించామనడము ఏవిధంగా సమర్థనీయం? కాంగ్రెసు సిద్ధాంతాల్లో నమ్మకం లేనివారు కాంగ్రెసును వదిలి బయటకు పోవచ్చు. ఈ సంఘటన స్థాపనకు కారకులెవరో గట్టిగా విచారించి, అధిష్ఠాన వర్గము చర్య తీసుకోవాలి. సరోజినీదేవి రెడ్డిని గద్దించాలట! సంజీవయ్యను వుంచాలట! మరొకరు గట్టి ముఖ్యమంత్రి కావాలంటారు. దీనిగూఢార్థం ఏమిటో? సంజీవయ్యబలాన్ని దవిచూసిన వ్యక్తి బలపరుడైన ముఖ్యమంత్రి కావాలనడం హాస్యాస్పదం.

అత్యాశ్రితాకు అత్యంత ఆప్తమిత్రుడు. కానీ అతడిని విడనాడుకున్న సందర్భంలో ఒక కథ చెబుతున్నాను. మీకంతా తెలాక్షేత్రం తెలుసు. అక్కడొక చిత్రం వుంది. అందులోనే ఈవివరాలు వున్నాయి. ఒక రాజుకొడుకు రథాన్ని ఆవుదూడపైనుంచి పోనిస్తే, ఆవు బిడ్డ రాజుకు ఫిర్యాదుచేసింది. రాజు ఆదూడను రథంమీదవుంచి తన కొడుకు మీదుగా ఆరథాన్ని న్యాయంకోసం పోనిస్తాడు. చివరకు ఆకుమారుని జీవితలు బ్రతికిస్తారు. తప్పుచేసినవాడు కొడుకేఅయినా శిక్షించి న్యాయం జరిపించడమేఈకథపరమార్థం. మరొకరు అల్బోబరు ఆరోపేదీన గ్రీన్‌లాండ్‌ను ముఖ్యమంత్రి నివాసాన్ని ఆక్రమించుకుంటూ మనరాదా? మంత్రులన్నవారు నీతి నిజాయితీతో వుండాలి. ముసుగులో గుద్దులాటగా ఐక్యసంఘటన పేరుతో మంత్రులుగావుంటూ ముఖ్యమంత్రినిదించే యత్నము చేయడం సబబుగాదు.

కాంగ్రెసు అధిష్ఠాన వర్గమువారు ఈ వ్యవహారాలన్నీ సుదీర్ఘముగా ఆలోచించి అట్టివారికి తగు సూచనలు చెప్పగలరని నేను నమ్ముతున్నాను. కాంగ్రెసు కార్యకర్తలంతా అట్టి కాంగ్రెసువారులను దారికితేవాలని కోరుకున్నాను. ప్రజలు ప్రజాస్వామ్య సిద్ధాంతాలను పఠించేట్టు చెయ్యాలి. శ్రీ పి. తిరుమల రావు అభినందనా అర్పించారు.

అమెరికా పెట్టిన నిషేధాలు 'వివక్షతతో కూడినవి'

క్రుశ్చేవ్ విమర్శ: హార్వర్డ్ విద్యాలయం ఆహ్వానానికి సోవియట్ ప్రధాని తిరస్కృతి

కేంబ్రిడ్జి (అమెరికా), సెప్టెంబర్ 17: మాన్‌హాటన్ దీవి వెలుపల తమ చమురాపై అమెరికా ప్రభుత్వం పెట్టిన విధి నిషేధాలు వివక్షతతో కూడినట్టివని సోవియట్ ప్రధాని శ్రీ క్రుశ్చేవ్ విమర్శించారు.

హార్వర్డ్ న్యాయశాస్త్ర విద్యాలయం వారు అక్కడకు వచ్చి ఉపన్యసించవలసిందిగా శ్రీ క్రుశ్చేవ్‌ను ఆహ్వానించారు. ఇది అమెరికా ప్రభుత్వం విధించిన ఆంక్షల పట్టకమందు జరిగింది.

సోవియట్ ప్రధాని గురువారం రాత్రి ఆ విద్యాలయం వారికి ఒక సందేశం పంపుతూ తాము వారి ఆహ్వానాన్ని మన్నించలేక పోతున్నానన్నీ, అందుకు కారణం అమెరికా ప్రభుత్వం తమ చమురాపై వివక్షతతో కూడిన విధి నిషేధాలు పెట్టటమేననీ తెలిపారు.

ఆ సందేశంలో ఇంకా ఇట్లావుంది: ప్రజాస్వామ్య దేశమైన అమెరికాలో స్వేచ్ఛా సాహిత్యాలను అనుభవించే అవకాశం నాకు లేకుండా విదేశాంగ శాఖ చేసింది. ఐక్యరాజ్య సమితి సమావేశానికి సోవియట్ ప్రతినిధివర్గం నాయకుడుగా నేను వస్తున్నాను. సోవియట్ యూనియన్‌కూ అమెరికాకూ, ప్రపంచంలోని ఇతరదేశాలకూ కూడా చాలా ముఖ్యమైన సమస్యలు ఈ సమావేశంలో చర్చకు రానున్నాయి. వీటి స్వభావాలలో కల్లా అత్యంత ప్రధానమైన నిరాయుధీకరణ సమస్యపై సమాధానంకోసం ఈ సమావేశంలో ప్రయత్నించవలసిన అవసరం వుంది. ఈ పరిస్థితులలో ఈ సమావేశానికి వస్తున్న నాపై ఇటువంటి విధి నిషేధాలు పెట్టటం చాలా విచిత్రంగావుంది. నేను ఈ సమావేశానికి రావటం మీ దేశంలో కొన్నివర్గాలకు ఇష్టంలేదని దీనివల్ల స్పష్టమవుతోంది.

నేను మీ విద్యాలయానికి వచ్చి విద్యార్థులముందు ఉపన్యసించటంవల్ల ఉభయదేశాల ప్రజల పరస్పరం బాగా అవగాహన చేసుకొని, స్నేహభావం పెంపొందించుకొనేందుకు వుపయోగపడుతుందనేది నేనే చెప్పనక్కరలేదు. కాని ఈ పరిస్థితులలో నేను మీ ఆహ్వానాన్ని అంగీకరించలేకుండా వున్నాను.

ఈ సందేశాన్ని శ్రీ క్రుశ్చేవ్ వాషింగ్టన్‌లోని తమ రాయబారి కార్యాలయానికి పంపగా, అక్కడివారు దానిని ఈ విద్యాలయాధికారులకు పంపారు. వీరు దీనిని విడుదలచేస్తూ ఇదంతా ప్రచారాత్మకంగా వున్నదని వ్యాఖ్యానించారు.

"భారత సరిహద్దు అతిక్రమించింది అమెరికా విమానాలేగాని చైనావి కావు"

అధిక్షేపణ తిరస్కరిస్తూ పెకింగ్ జవాబు

హాంకాంగ్, సెప్టెంబరు 17: చైనాకు సంబంధించిన టిబెట్ ప్రాంతాలనుండి వస్తున్న విమానాలు భారతసరిహద్దులు అతిక్రమించాయని భారతప్రభుత్వం పంపిన అధిక్షేపణను చైనా తిరస్కరించింది. నవచైనా వార్తాసంస్థ ఈ విషయం వెల్లడించింది.

చైనా వైదేశిక మంత్రిత్వ సమాచార శాఖ ప్రతినిధి ఒకరు నేడు పెకింగ్‌లో మాట్లాడుతూ బాంగ్‌కాక్ నుండి బయలుదేరిన అమెరికా విమాన దళం పారాచూట్‌ల ద్వారా గూఢచారులను దింపే ఉద్దేశ్యంతో చైనా భూభాగాంతర్భాగాలలోకి పయనించిందనీ ఆ విమానాలనే చైనా విమానాలని భారత ప్రభుత్వం భ్రమించిందనీ ఆరోపించారు. ఈ అమెరికన్ త్రీయంత్రాలను పారా చూట్‌లద్వారా దింపటం కొరకు ప్రయాణించాయనీ, అతిరువాతి మళ్ళీ భారతసైనా సరిహద్దుల నతిక్రమించి బాంగ్‌కాక్‌కు తిరిగి ఆ విమానాలు ప్రయాణం చేశాయనీ ఆ ప్రతినిధి తెలియచేశారు.

గురు తెలియని విమానాల సందర్భంలో వాటిని బలవంతంగా దించివేయటం కానీ, కాల్చివేయటంకానీ చేయవలసిందని శ్రీ చౌ బర్మాకు సలహాఇస్తూ ఒక పత్రాన్ని పంపారనీ, అదే సూత్రం భారతదేశానికి కూడా అనువర్తిస్తుందనీ ఆ ప్రతినిధి వివరించారు.

భారత ప్రభుత్వం మొత్తం 52 పర్యాయాలు తమ సరిహద్దులను చైనా విమానాలు అతిక్రమించాయని ఆరోపించిందనీ, తేదీలనుబట్టి చూస్తే చా-ఎన్-లై ఢిల్లీకి వెళ్ళి వచ్చినతరువాత మూడు పర్యాయాలు మాత్రమే చైనావిమానాలు భారతి భాగాన్ని అతిక్రమించినట్లు తెలుస్తున్నదనీ ఇది గమనార్హమనీ ఆ ప్రతినిధి తెలియచేశారు.

"వాస్తవాలు స్పష్టంగా నిశితీకరించాం. ఆ తరువాతకూడా భారతదేశం చైనాకు తన అధిక్షేపణను తెలియచేయటం చాల అమిత్రదర్శ" అనీ అంటూ భారత అధిక్షేపణకు చైనా ప్రభుత్వం తనతీవ్ర విధానాన్ని తెలియచేసిందని ఆ ప్రతినిధి చెల్లడించారు.

భారత చైనా సరిహద్దులపై విమానాలు విహరించే విషయంలో ఉభయదేశాలు జాగ్రత్తగా ఉండటం అవసరమని సకాలంలో జరిగినకొరకు గుర్తించి ఎవరిపక్షాన వారు తగుచర్యలు తీసుకోవాలని ఈ ప్రతినిధి సూచించారు.

విమానదళ ఉదంతపు వివరాలను గత ఏప్రిల్ లోనూ ఢిల్లీలో భారత చైనా ప్రధానులు కలుసుకున్న సందర్భంలో శ్రీ చౌఎన్ లై శ్రీ నెహ్రూకు వివరించారని కూడా ఆ ప్రతినిధి వివరించారు.

టిబెట్ ప్రాంతంనుండి ఏ విమానాలు భారత దేశపు సరిహద్దులను అతిక్రమించలేదనీ, ఈ సందర్భంగా భారత ప్రభుత్వపు అధిక్షేపణను చైనా ప్రభుత్వం తిరస్కరించిందనీ ఆ ప్రతినిధి వల్లడించారు.

భారత ప్రభుత్వం తమ భాగాల నతిక్రమించినట్లు గుర్తించిన విమానాలు తమవి కావనీ, అవి అమెరికావనీ శ్రీ చౌ శ్రీ నెహ్రూకు గత ఏప్రిల్ లో కలుసుకున్నప్పుడే తెలియచేశారని ఈ ప్రతినిధి అన్నారు.

ఈ అమెరికన్ విమానాలు బాంగ్‌కాక్ నుండి బయలుదేరి బర్మామీదుగా కానీ చైనామీదుగా కానీ ఎగురుతూ భారతి చైనా సరిహద్దుల మీదుగా చైనాలోని మారుమూల ప్రాంతాలలోకి గుప్త చారులనూ, ఆయుధాలనూ, విస్ఫోటకాలనీ ఈ ప్రతినిధి సూచించారు.

ఇంక్ అనకండి... క్వింక్ అని అడగండి

క్వింక్‌పక్కనే సాల్వ్-X ను గలిగియున్న ఏరా మీద వ్రాయుచున్నప్పుడు మీ పెన్‌పై ఇబ్బంది వలదు. 2 ఔన్సుల వరలు 20 పైసలు దోరుపోకుండ స్టాండింగ్ పిల్లలో దొరుకుతుంది. భారతదేశంలో తయారుచేయబడినది.

పార్కర్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్
గిండీ, మద్రాసు. 15.

ప్రసిద్ధ పార్కర్ 51 పెన్‌ను కనుగొనుచేసే ఇదే కంపెనీ తయారు చేసినది.

టాటావారి 501 బార్ సబ్బు

పూవు మీ అదృష్టం చెప్పగలదు

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్నీ, మీ పరిణామ చర్యలనుగురించిన్నీ మీరు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టు కార్డుపైన మీకు యిష్టమగు ఒక పుష్పము పేరున్నూ, మీరు వ్రాయు తేదీ, వేళ వివరములనున్నూ, మీ పరిణామ చిరునామాయున్నూ పంటనే వ్రాసి పంపండి. జ్యోతిషశాస్త్రము లోని రహస్య గణితము మూలముగా మేము గుణించి, మీరు కార్డు వ్రాసిన తేదీలగాయతు 12 మాసములలోని మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవిత మార్గము, ఏ వ్యవహారములో మీకు జయము కలుగునో, ఉద్యోగం విషయంలో మంచి చెడ్డలు, మార్పులు, ఆరోగ్య విషయము, పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, నిధినిక్షేపములు, లాటరీ, అకస్మాత్ద్రవ్య లాభము మొదలగువానినిగురించి స్పష్టముగా మాసవారీగా వ్రాసి రు. 1-25 న.పై లకు మాత్రము వి. పి. గా పంపగలము. (వి.పి. ఛార్జీలు ప్రత్యేకం). దుష్టగ్రహము లేనైనా పున్నయెడల శాంతిచేయు విధానం కూడా తెలుపగలము. వివరములు మా పూచీపైన పంపబడును. మేము పంపిన భోగట్టా మీకు తృప్తిగా లేనియెడల పైకము వాపసు. ఒకసారి పరీక్షించండి. అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

Pt. Dev Dutt Shastri, Raj Jyotishi (AP-3) JULLUNDUR CITY.

మెండరు నోటీసు

వెలుదుర్తి పంచాయితీ

1960 సం॥ సెప్టెంబరు నెల 26-వ తేదీ సాయంత్రము 4 గంటల వరకు వెలుదుర్తి పంచాయితీ కార్యాలయములో యీ దినమున సంతకము చేసినవారిచే వేయబడిన మెండర్లు కంట్రాక్టుదారుల వద్దనుండి తీసికొనబడును. మెండరు ఆరోజున సాయంత్రము 4-30 గంటలకు హాజరు కాబడు కంట్రాక్టుదారులు, లేక వారి యేజంట్లు యెదుట తెరువబడును. మెండరు ఫారముతో ధరావతు మొత్తమును చెల్లించిన రశీదును జతపరుచవలయును. ఏ కారణమును చూపకుండా మెండరును మంజూరు చేయకుండా యందు హక్కును పంచాయితీ కార్యనిర్వాహకోద్యోగి కలిగియున్నారు. మెండరు మొత్తము ఆమోదింపబడిన కంట్రాక్టుదారుల డిపాజిట్లు మొత్తము వెంటనే వాపసు ఇవ్వబడును. ఇతర వివరములు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును.

పనులవివరములు

పనిపేరు	ఎస్టిమేటు మొత్తము	ధరావతు మొత్తము
1. హరిజనవాడ బావి రిపేర్లు, దానికి పైదు కాలువను నిర్మించుట	1000/-	50/-
2. పేకు బజేసాబు యింటివద్ద నుండి లంజ బండకు పోవు రస్తావరకు మెటల్ రోడ్డు వేయుట	1300/-	65/-
3. నేసే యీరప్ప నందులో బండ పరుపు పర్చుట	620/-	31/-
4. మూల మాదన్న ఇంటినుండి నేకన్న ఇంటి వరకు బండ పరుపు పర్చుట	[illegible]	[illegible]
5. ముల్లా ఖాజామియ్యా అంగడినుండి పోలీసు లైను వరకు మెటల్ రోడ్డు వేయుట	700/-	35/-
6. కొల్లిన బీసాబు ఇంటినుండి నేసేగేరి మీదుగా గుడిసె పెద్దమారెమ్మ ఇంటివరకు మెటల్ రోడ్డు వేయుట - 160 అడుగుల పొడవు పైదు కాలువ మూసోవారీ పర్కుతో సహా	1000/-	50/-
7. గొల్ల ఓబులేసు యింటివద్దనుండి నేసే రామన్న కట్ట వరకు మెటల్ రోడ్డు వేయుట	750/-	37/-
8. పల్లంకొండ వెంకటస్వామి నందులో బండ పరుపు పర్చుట	600/-	30/-
9. హరిజన పసల గిడ్డయ్య ఇంటినుండి హరిజనవాడి వరకు మెటల్ రోడ్డు వేయుట	800/-	15/-
10. పంచాయితీ యేరియాలో ముఖ్య స్థలములలో 20 డస్టు

అల్లూరి, సంజీవయ్యలపై కాంగ్రెస్ అధ్యక్షునికి ఫిర్యాదు

ఖమ్మంజిల్లా కాంగ్రెస్ ఆహ్వానాన్ని తృణీకరించారని శ్రీ సిద్దారెడ్డి ఆరోపణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 17: ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య శ్రీయుతులు అల్లూరి సత్యనారాయణరాజు (పశుసంవర్ధక మంత్రి), కె. చంద్రమౌళి (దేవాదాయశాఖ మంత్రి) గార్లు విచ్ఛిన్నకర ధోరణులగూర్చి ఖమ్మంజిల్లా కాంగ్రెసు సంఘాధ్యక్షుడు శ్రీ యస్. సిద్దారెడ్డి అఖిలభారత కాంగ్రెస్ సంఘాధ్యక్షుడు శ్రీ సంజీవ రెడ్డికి ఫిర్యాదు చేశారు.

శ్రీ సిద్దారెడ్డి తనలేఖలో యిలా పేర్కొన్నారు.

"ముఖ్యమంత్రి తిక్కన మంత్రులు నిన్న ఖమ్మంలో వచ్చినందర్భంగా జిల్లా కాంగ్రెసు సంఘం అన్నిమండలి కాంగ్రెసు సంఘాల కార్యకర్తలు 'బ్లాక్' కాంగ్రెసు అధ్యక్షులు జిల్లా కాంగ్రెస్ సభ్యులు, జిల్లా కాంగ్రెసు సంఘంలోని కార్యకర్తలతో- కాంగ్రెసు కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసింది. మంత్రులు ఖమ్మంపురాగానే జిల్లా కాంగ్రెసు సంఘాధ్యక్షుడు కార్యదర్శి తక్కిన కార్యకర్తలు వారికి స్వాగతం చెప్పారు. జిల్లా కాంగ్రెసు సంఘం కార్యాలయంలో ఏర్పాటుచేసిన కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో ఉపన్యసించ వలసిందిగావిజ్ఞప్తిచేశారు. కాని మంత్రులు ఉపన్యసించుటకు నిరాకరించి ఇంకొక సమావేశంలో ఉపన్యసించుటకు వెళ్లారు.

ఒక కాసేపట సభ్యునితో సహా కొందరుగల సంఘం మంత్రులు వెళ్ళిన సమావేశాన్ని ఏర్పాటు చేసింది.

జిల్లా కాంగ్రెసు సంఘం పంపిన కార్యక్రమం తమకు అందినట్లు ముఖ్యమంత్రి అంగీకరించారు. కాని శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుతో సంప్రతించిన తరువాత మేము ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొనుటకుమాత్రం కాదనగలేక పోయాము. దీని బలవత్కారాల ద్వారా సైతే ఈ గౌరవనీయులైన మంత్రులు అధికారములోకి వచ్చారో, అజిల్లా కాంగ్రెసు సంఘంను నిర్ణయించిదాని ప్రతిష్ఠను చెడగొట్టుటకుకలవరపరచిన ఒక కాంగ్రెసు వ్యతిరేకమైన శక్తులను ఏర్పాటు చేసే ప్రయత్నాలకు ఒక కాంగ్రెసు సభ్యుడు అని కలవరపడ్డాము. ఉన్న తాధికారులు పరిపాలకులలో పెరుగుతున్న ఈ అనవసర, అపాయకర ధోరణులకు రూపు మాపుటకు తగు చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాము.

మంత్రుల పద్ధతిని కర్షిస్తూ 15 బందల మంది పోజరయిన కాంగ్రెసు కార్యకర్తల సమావేశం తీర్మానం చేసింది. ప్రజలతృప్తిలో మంత్రుల యీ చర్య కాంగ్రెసు వ్యవస్థ ప్రతిష్ఠను స్పష్టంగా తగ్గించినదని తీర్మానము పేర్కొన్నది.

మంత్రుల పద్ధతిని తీవ్రంగా విమర్శిస్తూ శ్రీయుతులు జలగం వెంగళరావు (జిల్లా పరిషత్ అధ్యక్షుడు) జిల్లా కాంగ్రెసు సంఘకార్యదర్శి, కార్యదర్శి) వివిధ మండం కాంగ్రెసు సంఘాల కార్యదర్శులు కాసిన సభ్యులు సమావేశంలో ఉపన్యసించారు.

మంత్రుల ఖండన

ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య, అల్లూరి సత్యనారాయణ రాజాగార్లు డి. సి. సి అధ్యక్షుడు పేర్కొన్న విషయాలు సత్య దూరములన్నారు. వారు ఇలా అన్నారు:

"మేము ఈ కార్యక్రమాన్ని విడుదల చేసినపుడు — మునిసిపల్ సంఘ సమావేశము, న్యాయవాదుల స్వాగతం, బాలికల పాఠశాలలో విద్యార్థినుల స్వాగతం, మండల కాంగ్రెసు కార్యకర్తల స్వాగతకార్యక్రమాలు ఏర్పాటు చేశామని శ్రీ బొమ్మకంటి సత్యనారాయణరావు, శ్రీమతి లక్ష్మీకాంతమ్మ, పురపాలక సంఘాధ్యక్షులు తూకు వ్రాశారు. జిల్లా కాంగ్రెసు సంఘం వారు ఏర్పాటుచేసిన కాంగ్రెసు కార్యకర్తల సమావేశ విషయము డి. సి. సి. అధ్యక్షుడు చిత్రీకరణంలో తెలియకోరారు. మొదట వేసుకున్న కార్యక్రమాన్ని మార్చుకోలేనందున తక్కిన సమావేశాల్లో పాల్గొనవలసిందిగా డి. సి. సి. అధ్యక్షుడు, జిల్లా పరిషత్ అధ్యక్షుడు, తక్కిన కార్యకర్తలను కోరాము.

మొదటి అధికార, అనధికార సమావేశంలో తప్ప తక్కిన సమావేశాల్లో పాల్గొనలేదని డి. సి. సి. అధ్యక్షుణ్ణి, జిల్లా పరిషత్ అధ్యక్షుణ్ణి మంత్రులు విమర్శించారు.

ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య నిన్న ఖమ్మం పురపాలక సంఘం వారి సన్మానానికి సమాధానమిస్తూ "పురపాలక సంఘాలు పట్టణాలలోని ప్రజల పౌరసౌకర్యాల ఎడిలనే గాక ఆర్థిక, సాంఘిక, వైజ్ఞానిక, కళాభ్యుదయానికి కూడా కృషి చేయాలని, విన్నవించారు. రాష్ట్రములో ఏర్పడిన కొత్త పరిస్థితులను గూర్చి ముచ్చటిస్తూ "పురపాలక సంఘమువారి కొత్త మంచి కార్యక్రమాలు తెలపవలెనంగా, అందులో తక్కువ ఖర్చుతో మంచి రోడ్లు, కాల్వలు, అందు బాటులోకి తెస్తామన్నారు. పురపాలక సంఘంవారి ఆదాయాన్ని పెంచి వేయవలని ప్రజలకు ఎక్కువ పనులు చేకూర్చి పట్టణాలను అందంగా తీర్చి దిద్దవలసిందిగా కోరారు.

శ్రీ గల్లా కేశవరావు (పురపాలక సంఘాధ్యక్షులు) పురపాలక సంఘమువారు ప్రజలకు మేలు చేయడానికి ప్రభుత్వ సహాయము అధికముగా కావాలని కోరారు.

పబ్లిక్ వర్క్స్ మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజు ప్రాచ్యదేశాల్లో ప్రజల పారిశుద్ధ్యఅలవాట్లనుగూర్చి చెప్పి మురికివాడ పారిశుద్ధ్యమును కాపాడుటకు ప్రతివారు తోడ్పడాలని అన్నారు.

దేవాదాయ మంత్రి మానవ కోటికి ఆధ్యాత్మిక విలువలను గూర్చి బోధించారు.

శ్రీ ఎల్లా ప్రగడ కృష్ణమూర్తి అభివందనములు తెల్పారు.

అమెరికానుంచి మైలో ఎగుమతి

చెంగల్పూరు, సెప్టెంబరు 17: అమెరికా-భారత్ ఒప్పందాల ప్రకారం భారతదేశానికి నాణ్యమైన మైలో, పాలపొడి వస్తుందని కేంద్ర వ్యవసాయశాఖా ఉపమంత్రి శ్రీ ఎం. వి. కృష్ణప్ప నేడిక్కడ పత్రికా ప్రతినిధులకు తెలియజేశారు.

శ్రీ కృష్ణప్ప ఇలా అన్నారు: "1960 సంవత్సరాంతివరకు మైసూరుకు 10 వేల టన్నుల ధాన్యంసరఫరా చేసేందుకు కేంద్రం అంగీకరించింది. మైసూరులోని ఆహారకొరత పరిస్థితులను ఎదుర్కొనడానికి సెలకు 6 వేలనుండి 10 వేల టన్నులవరకు గోధుమ సరఫరాను పెంచటానికికూడా అంగీకరించింది."

మైసూరులోని అత్యవసర పరిస్థితులను ఆదుకొనేందుకు 50 వేలటన్నులగోధుమ నిల్వవుంది. కొత్త మైసూరు ధాన్యం నిల్వ 15 వేల టన్నులు.

మిగులు రాష్ట్రమైన ఆంధ్రకు 50 వేల టన్నుల ధాన్యాన్ని సరఫరా చేసి ఎమిలేని మైసూరురాష్ట్రాన్ని కేంద్రం అలక్ష్యంచేసిందని మైసూరు రాష్ట్ర శాసనసభలో విమర్శలు బయలుదేరాయి.

కేంద్రమంత్రి శ్రీ కె. సి. రెడ్డితో కలసి శ్రీ కృష్ణప్ప మైసూరులోని దుర్భిక్షప్రాంతాల పర్యటన తలపెట్టారు.

మైసూరు కాంగ్రెసు శాసనసభా పక్షంలో శ్రీ నెహ్రూ నిన్న చేసిన ఉపన్యాసం మంత్రివర్గ పాలకవర్గాలలో విభిన్నాభిప్రాయాలు కలిగించింది. ఢిల్లీ ఇకముందు ఏ నిర్ణయం చేస్తుందోనని అంతా ఎదురుచూస్తున్నారు.

హైదరాబాదు- వార్తలు

సి. వి. జయ, టి. ఆర్. కమల, యస్. జంబుకం, యస్. సులోచన, జి.వి. లక్ష్మి సి. యస్. చిత్రలేఖ, ఆర్ యమునా, బి. యస్, మోహన్, డి. గురురాజన్ బహుమతులు పొందారు.

హైదరాబాదు ఆర్టుసొసైటీ వార్షిక సర్వసభ్య సమావేశం గత వారం లో జరిగింది. కార్యవర్గం ఎన్నికైంది.

అధ్యక్షులు: శ్రీ యల్. యస్. గుప్త, ఉపాధ్యక్షులు: శ్రీ పి. టి. రెడ్డి, శ్రీ డి.వి. సుబ్బారెడ్డి, కార్యదర్శి: శ్రీ సయద్ మసూద్ అహమద్, సంయుక్త కార్యదర్శులు: శ్రీ జగదీశ్ మిత్తల్, శ్రీ బి. మధుసూధనరావు, కోశాధికారి: శ్రీ డి. బి. సూర్నికర్.

నెహ్రూ ఆయూబ్ చర్చలు

పరిశీలనకు రానున్న అంశాలు

కరాచీ, సెప్టెంబర్ 17: సెప్టెంబర్ 19 న ఇక్కడ ప్రారంభం కానున్న భారతప్రధాని, పాకిస్తాన్ అధ్యక్షుల సమావేశంలో కాశ్మీర్ సమస్య, కొందరికుల ఆస్తి పాస్తులు, ఇతోధిక ఆర్థిక సహకార కార్యక్రమాలూ ప్రధాన విషయాలు కానగలవని అభిజ్ఞవర్గాలవారు అనుకుంటున్నారు. ఉభయదేశాల అగ్రనాయకుల చర్చలకు ఒక ప్రాతిపదిక లేకపోయినా (1) కాశ్మీర్, (2) కొందరికుల ఆస్తి, (3) భారత పాకిస్తాన్ సాధారణ సంబంధాలు, (4) ఉభయదేశాల మధ్యని రృణ రహితమైన ప్రయాణాలూ, (5) సన్నిహిత సాంస్కృతిక సంబంధాలూ, (6) నదుల మార్పిడి విధాన వాణిజ్యంలో ఒకరిపై ఒకరు ఆధారపడటం, (7) ఇతోధిక ఆర్థిక సహకారం, (8) ఉభయదేశాలకు సంబంధించిన ప్రముఖ ఆర్థిక సమస్యలూ అనే అంశాలపై చర్చలు జరుగగలవని తెలుస్తున్నది.

ఈ చర్చలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని తెలుస్తున్నది. శ్రీ నెహ్రూకు స్వాగతం ఇవ్వబోవుటకు శ్రీ అయూబ్ ఖాన్ రావల్పిండినుండి నేడు ఇక్కడికి వచ్చారు.

రోకలిబండ దెబ్బలతో భార్య విటుడి హత్య

కలసివుండగా కళ్లారాచూసిన భర్తకోపోద్రిక్త చర్య: కరింనగర్ కోర్టులో ఏడాది శిక్ష

హైదరాబాద్, సెప్టెంబరు 17: తన భార్య ప్రియుడైన గంగారాం అనే వ్యక్తిని చంపివేసేదానికి నరసింహులు అనేవ్యక్తికి ఒకసంవత్సరం కఠినశిక్ష విధిస్తూ కరీంనగర్ సెషన్సుజడ్జి శ్రీ ఎస్. మధుసూధనరావు నేడు తీర్పు చెప్పారు.

ప్రాసిక్యూషన్ వారి కథనం ఇలా ఉంది.

నరసింహులు భార్య అయిన శ్రీమతి రాజాకు గంగారాం అనే వ్యక్తితో సన్నిహితసంబంధాలు ఉన్నాయి. మే 26 వ తేదీ సాయంత్రం 6 గంటలకు నరసింహులు ఒక ఖాళీయింట్లో తన భార్య గంగారాంతోకలిసి ఉండటాన్ని చూశాడు. ఆ దృశ్యం చూచినవెంటనే అతడు కోపోద్రిక్తుడయ్యాడు. తక్షణం ఆ ప్రక్కనే ఉన్న రోకలిబండతీసుకొని గంగారాంతలపై బలంగా మోదాడు. ఆ సంఘటన చూచిన అతని భార్య ప్రక్కనేఉన్న గోడదూకి పారిపోయి తనను తాను రక్షించుకోగలిగింది.

ఆ సందర్భంగా తగిలిన గాయాల వలన గంగారాం తరువాత చనిపోయాడు.

మరణించిన గంగారాం తాను రోకలితో మోదటం నిజంకాదని నిందితుడు ప్రతివాదం చేశాడు.

సెషన్సుజడ్జి తమ తీర్పులో ఈ విధంగా అభిప్రాయపడ్డారు.

'తన భార్య గంగారాంతో ఉండగా చూసిన నరసింహులు ప్రాసిక్యూషన్ వారు ఆరోపించిన విధంగా గంగారాం తలపగుల గొట్టాడనే విషయంతో నేను ఏకీభవిస్తున్నాను.

ఏకాంత గృహంలో తనభార్యనూ గంగారాంనూ చూసిన నరసింహులు గంగారాం పై చేయి చేసుకున్నాడు. ఇలాంటి కేసులలో శిక్ష ద్వందార్థసాధకంగా ఉండాలి. తనభార్యను చెరచిన నీచుడైన పరభార్యాసంభోగుడిని చంపటం నైతిక రీత్యా ఎంత సమర్థనీయమైనా తనచేతులతో తనపగను తీర్చుకోవటానికి పూనుకుంటే అది అతనికే ప్రమాదంగా పరిణమిస్తుంది. ఈ సందర్భంలో మరో విషయంకూడా గుర్తుంచుకోవాలి.

పరదారలతో సంబంధం పెట్టుకునే నీచుడు తాను ఏంచేసినా చెల్లుతుందనీ, తనను తక్షణం శిక్షించేనాథుడులేడనీ భావించేందుకు ఏ ధర్మమైన ప్రోత్సాహమూ లభించకూడదు."

అమెరికా బ్యాంకుల జాతీయీకరణ

క్యూబాప్రభుత్వ నిర్ణయం

హవానా, సెప్టెంబరు 17: ఇక్కడ వున్న మూడు అమెరికా బ్యాంకులను జాతీయం చేస్తున్నట్లుగా గత రాత్రి అధ్యక్షుడి భవనంనుండి తీర్మాన పత్రం (డిక్రీ) వెలువడింది.

అధ్యక్షుడు ఓస్వాల్డో డోర్టికాస్, క్యూబా ప్రధాని డాక్టర్ ఫిడెల్ కాస్ట్రోలు ఈ పత్రంమీద సంతకాలు చేశారని అధికార ప్రకటన తెలియజేసింది. ఈ అజ్ఞల వివరాలు తెలియరాలేదు.

దేశభద్రతల దృష్ట్యా అవసరమైతే క్యూబాలోని అమెరికా సంస్థలను కాని, అమెరికా పౌరుల ఆస్తులనుకాని స్వాధీనం చేసుకునే విధంగా క్యూబా మంత్రివర్గం ఒక చట్టాన్ని చేసింది.

క్యూబా బ్యాంకు ఉద్యోగుల సంఘానికి సంబంధించిన సాయుధ దళాలు నేటి అర్ధరాత్రి సమయానికి కొత్తగా ముందు హవానాలోని మూడు అమెరికన్ బ్యాంకులలో ప్రవేశించాయి.

ఈ సాయుధ దళాలు ఒక క్యూబా బ్యాంకులో కూడా కనిపించాయి. అయితే ఈ బ్యాంకు ఉద్యోగుల సంఘాలదళాలు అన్ని క్యూబా బ్యాంకులనూ ఆక్రమిస్తాయో లేదో తెలియదు.

ఈ చర్యలను వివరిస్తూ ఇంతవరకూ అధికార ప్రకటన వెలువడలేదు.

తాము బ్యాంకు రికార్డులు తగులబడకుండా చూడటానికి, రక్షించటానికి వాటిని ఆక్రమించినట్లు సాయుధదళాల ప్రతినిధి ఒకరు తెలియజేశారు.

క్యూబా విమానం జప్తు

అమెరికా అధికార్ల చర్య

న్యూయార్క్, సెప్టెంబర్ 17: క్యూబా ఎయిర్ లైన్సుకు సంబంధించిన రెండవ విమానాన్ని హవానా నుండి ఇక్కడికి రాగానే ఐడిల్ వైల్డ్ విమానాశ్రయాధికారులు స్వాధీనం చేసుకున్నారు.

1959 వ సంవత్సరం తొలూకు బిల్లులు క్యూబా ప్రభుత్వానికి పంపారనీ అవి చెల్లింపక పోవటమే ఈ స్వాధీనానికి కారణమనీ తెలుస్తున్నది.

రెండు విమానాలనూ పోలీసు రక్షణ క్రింద విమానాశ్రయాధికారులు ఉంచారు.

ఆహారధాన్యాల చౌకదుకాణాలు

వెనుకబడిన తరగతుల సమాఖ్య సూచన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబరు 14: చౌక ఆహారధాన్యాల దుకాణాలను హరిజన సేవక సంఘాలకు, దళితవర్గాల సమితికి, కార్మిక కంట్రాక్టు సంఘాలకు వృత్తిసాయి కూలీల సహకార సంఘాలకు అప్పగించాలని ప్రభుత్వానికి ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సమాఖ్య సూచించింది.

శ్రీ యస్. నాగప్ప (పార్లమెంటు మాజీ సభ్యుడు) శ్రీ ఇ. వాడపల్లి ఒక ప్రకటనచేస్తూ చౌక దుకాణాలను పంచాయతీ సమితులకు అప్పగిస్తే పేదలకు లాభం వుండదని చాలామంది పంచాయతీ సమితి అధ్యక్షులు పేద భూస్వాములు గనుక వారు పేద ప్రజలను లెక్కచేయరని తెలిపారు. అంతే విహీనులకు, 12 ఎండ్ల లోపు పిల్లలకు ప్రభుత్వం జీవనభృతిగా కొంత మొత్తం ఇవ్వేస్తూ వుండాలని కూడా తెలిపారు.

కాంగో కల్లోలం

(1 వ పేజీ తరువాయి)

కొండ ముందుగా కొంతజరగాలి. అందుకని 80 నిముషాలసేపు సమావేశాన్ని వాయిదా వేయాలిఅని సమితిఅధ్యక్షులు సూచించారు.

మామూలుగా ఉన్న నియమ నిబంధనల ప్రకారం కొత్తరాజ్యాలను సభ్యులుగా చేర్చుకోడం సమితి గౌరవానికి తగట్టు ఉంది. ఏమైనా ఈ విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని సోవియట్ ప్రతినిధి శ్రీ జోరిన్ అన్నారు.

"సభ్యత్వపు దరఖాస్తుల విషయం పరిశీలనాంశాలలో చేర్చడానికి ఎవరూ అభ్యంతరం చెప్పలేదు. కాని వారి వారి ప్రకటనలు తయారు చేసుకోడానికి వ్యవధిచాలదు కనుక సమావేశాన్ని రేపటివరకూ వాయిదా వేయాలని, ఇదేదో తమపై వ్యవహారం అని అనుకోకపోతే, ఇలా వాయిదా వేయకతప్పదు" అని సోవియట్ ప్రతినిధి అన్నారు.

ఈ సమస్యను రేపటివరకు వాయిదా వేయడానికి అమెరికా ప్రతినిధికూడా ఒప్పుకొన్నారు.

మంగళవారం ప్రారంభమయ్యే మామూలు సమావేశంలో ఈ కొత్త రాజ్యాలకు సభ్యులుగా చేర్చుకోడం మంచిదిని ఘనా ప్రతినిధి సూచించారు.

కొత్తరాజ్యాలను సభ్యులుగా చేర్చుకోడానికి అవసరమైన కాగితాలు సిద్ధం కావాలని, రేపు ఈ విషయం తేల్చుకొందామని ఆనుకుంటే, రెండవ అంశంపై అంటే కాంగో పరిస్థితిపై చర్చ ఇవాళే ప్రారంభించవచ్చని అధ్యక్షులు అన్నారు. రేపు సభ్యులుగా చేరిన వెంటనే కొత్తరాజ్యాలు చర్చలో పాల్గొనవచ్చన్నారు.

ఇంత ముఖ్యమైన విషయంలో అధ్యక్షుని వైఖరి ఆశ్చర్యంగా ఉందని, నియమ నిబంధనలకు ఆయన ఎప్పుడూకట్టుబడి ఉండాలని సోవియట్ ప్రతినిధి అన్నారు.

చర్చనీయాంశాలలో మొదటి అంశంగా చేర్చడానికి సమావేశం ఆమోదించింది. ఒకఅంశాన్ని ఆమోదించినా తిరస్కరించినా 2/3 వంతుల మెజారిటీ లేనిదే మళ్ళీ వచ్చే సమావేశందాకా ఆ అంశాన్ని పునర్విమర్శించడానికి వీల్లేదు. పునర్విమర్శించవచ్చు అని అధ్యక్షుడు తనకుతానుగా నిర్ణయంచేసే వీల్లేదుఅని శ్రీ జోరిన్ హెచ్చరించారు. కాబట్టి మొదటిఅంశాన్ని ముందు తేల్చుకొని తరువాత అంశంపై చర్చించాలని ఆయన సూచించారు.

చివరకు ఈక్వెడార్ ప్రతినిధి ఈ సమావేశాన్ని 45 నిముషాలపాటు వాయిదా వేయాలని సూచించగా అందుకు 45 గురు అనుకూలంగా ఒకరు ప్రతికూలంగా ఓటుచేశారు. 26 మంది ఓటింగ్ లో పాల్గొనలేదు. ప్రతిపాదన నెగ్గి సమావేశం 45 నిముషాలసేపు వాయిదాపడింది.

భారతదేశంతో వాణిజ్యం అభివృద్ధికి జపాన్ ప్రయత్నం

పరపతిసౌకర్యాలు ఎక్కువచేసే సూచన: మరో90 లక్షల డాలర్లఅప్పుకుఢిల్లీఅభ్యర్థన

టోకియో, సెప్టెంబరు 16: భారతదేశం జపాన్ నుంచి ఉత్పత్తి సాధన సామగ్రిని కొనుగోలు చేయటం యథాప్రకారం జరిగాలన్నా, వృద్ధి కావాలన్నా జపాన్ అదేశానికి ఇంకా అధికంగా, మేలైన షరతులపైన ఆర్థిక సహాయం చేయాలని జపాన్ వాణిజ్య మంత్రిత్వశాఖ తయారుచేసిన ఒక నివేదిక సూచిస్తోంది.

ఈనివేదిక నేడు విడుదల అయింది. ఇందులో ఇంకా ఈదిసవ విషయాలు వున్నాయి: ఇప్పుడు భారతదేశానికి జపాన్ మొత్తంగా కొంతసొమ్ము మేరకు పరపతి సౌకర్యం కలిగిస్తోంది. ఇకమీదట దీనికితోడు, ఈ యీపనులకు ఈ యీ మొత్తాలు అని చెప్పకుండా కేటాయించాలి. పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన ఇతరదేశాలు అట్లాగే చేస్తున్నాయి.

1958 లో జపాన్ భారత దేశానికి 18 వేల మిలియన్ యెన్నుల మేరకు పరపతి మంజూరు చేసింది. అందులో మూడవవంతు మాత్రమే ఈ సంవత్సరం ఆగస్టువరకూ వాడుకోబడింది. ఇందుకు కారణం ప్రధానంగా భారతదేశం దీనిని వాడుకోటానికి ప్రారంభంలో తన ఏర్పాట్లు చేసుకోలేకపోవటమే. అయితే ఇప్పుడు అదేశం దీనిని వాడుకోవటం హెచ్చింది. 1961 మార్చిలోగా ఈమొత్తాన్ని వాడుకోవాలని అదేశం నిర్ణయించుకోవటమైంది. కాని దరిమిలాను కొన్ని కొన్ని సందర్భాలలో ఆగడుపును పొడిగించటమయింది.

భారతదేశం ఇప్పుడు మళ్ళీ మరొక 9 మిలియన్ డాలర్ల పరపతి కావాలని కోరుతోంది.

జపాన్ నుంచి భారతదేశానికి మామూలుగా జరిగే ఎగుమతులు 1958 నుంచీ తగ్గుతూ వచ్చాయి. ఇందుకు ముఖ్య కారణం ఆదేశానికి విదేశీద్రవ్యం కరువు కావటం, అందువల్ల ఆదేశం చెల్లింపు విషయంలో తనకు అనుకూలమైన షరతులపైన పరపతి కలిగించే దశాలనుంచే దిగుమతులు చేసుకోవలసి వచ్చింది. బ్రిటన్, అమెరికా, పశ్చిమజర్మనీ 20 ఎండ్లతర్వాత సొమ్ము చెల్లించే పద్ధతిపై భారతదేశానికి పరపతులు ఇస్తున్నాయి. కమ్యూనిస్టు దేశాలు తమ సరకులను భారతదేశపు రూపాయలపై స్వీకరించటానికి ఒప్పుకొంటున్నాయి. జపాన్ పరిస్థితి వాయిదామీద పెట్టి యిచ్చి, సొమ్మును రెండు సంవత్సరాలలో చెల్లించాలనటంవల్ల ఈ విషయంలో జపాన్ [illegible]

ఆంధ్రకు 600 కోట్ల ప్రణాళిక అవసరం

శాసనసభ ప్రత్యేకసమావేశం ద్వారా అడగాలని సూచన

హైదరాబాదు, సెప్టెంబరు 17:— తృతీయ పంచవర్ష ప్రణాళికలో ఆంధ్రప్రదేశ్ ఖర్చులకుగాను రూ 600 కోట్లను కేటాయించటానికి కేంద్రప్రభుత్వాన్ని కోరేనిమిత్తం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ ప్రత్యేక సమావేశం జరపాలని శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (స్వతంత్ర సభ్యుడు) నేడు సూచించారు.

గవర్నరుకు, శాసనసభ సభాపతికి లేఖలువ్రాస్తూ శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య రాష్ట్ర పంచవర్ష ప్రణాళికకు మంచి వాటా వచ్చేవిధంగా పట్టుబట్టాలని తెలియజేశారు.

"ఆంధ్రప్రదేశ్ ప్రణాళిక ముసాయిదాలో రూ 450 కోట్లు అని ఉండగా, దానిని రూ 850 కోట్లకు తగ్గించివేశారు. మద్రాసు రూ 400 కోట్లు కావాలని, బొంబాయి రూ. 900 కోట్లు కావాలని కేరళ రూ. 200 కోట్లు కావాలని పట్టుబట్టాయి" అని ఆయన పేర్కొన్నారు.

వర్షసూచన

మద్రాసు, సెప్టెంబరు 18: రాయలసీమ, తెలంగాణా, మైసూరు ప్రాంతాలలో గత 24 గంటలలో ఒక మోదిరిగానూ, కోస్తా ఆంధ్ర జిల్లాలలో స్వల్పంగానూ వర్షం కురిసినట్లు నేటి వాతావరణ కార్యాలయం ప్రకటన తెలియజేస్తున్నది.

రానున్న 24 గంటలలో ఆంధ్రప్రదేశ్ లో చాలాచోట్ల విస్తారంగా వర్షం పడవచ్చునని కూడా ఇదే ప్రకటన తెలుపుతున్నది.

న్యూయార్క్ దేవులో కృష్ణేవ్ నౌకవిడిదికి ఏర్పాట్లు

టిష్యా ప్రధానిపట్ల నిరసనగా అల్లర్లు

సాగించడానికికొందరు కార్తికులసన్నాహం

న్యూయార్క్, సెప్టెంబరు 16: శ్రీ కృష్ణేవ్ రాక సందర్భంలోతూరు: నది లేవుపద్ద చాలా హడావిడి జరుగుతోంది. వడ్రంగులు, చిత్రకారులు, డ్రైవర్ శాఖికులు అంతా పనులలో నిమగ్నులైనారు. మరమ్మతుల కార్యకలాపాలకు రు 71 వేలు రష్యా ఇస్తుందని భావిస్తున్నారు. శ్రీ కృష్ణేవ్ వచ్చే నౌక బాల్టికా ఆగే చోట ఇంతవరకు ఏనౌకా దిగలేదు. ఎవరూ ఆప్రాంతాన్ని వాడుకోలేదు. అందుకని ఈ పనులు అవసరమైనాయి. పైగా బాల్టికా నౌకపంటి దానికి ఆగేందుకు తగిన లోతు నీరు కూడా అక్కడ లేదు.

ఈ కార్మికులు ఇలాపనులలో మునిగి తేలుతూండగా, వేలాది ఇతర కార్మికులు కృష్ణేవ్ రాక సమయంలో వీలైనంత అల్లరి చేయడానికి పథకాలు వేస్తున్నారు. రెండు సంఘాలు తమకార్మికులను పిలిపించి, అల్లరి, ఆగం, కేకలు, మొదలైనవి చేయించడానికి ప్రయత్నిస్తున్నారు. కార్మికులు మాట్లాడే భాషలలోనే రష్యా భాషలో అవసరమైనవి, విసుర్లు) వీలయినంతవరకు చేద్దామని చూస్తున్నారు. బీచ్ నౌకలలో బాల్టికా బెంచీ ప్రయాణీకుడు ఇలా ఆగం చేస్తారట. ఇందుకు అధికారుల అనుమతి లభిస్తుందనే వీరి ఆశ.

"స్వేచ్ఛ" అనే ఒక ప్రతిమ ముఖభాగంపై ఒక నల్లటి ముసుగుకప్పి మరీ [illegible]

చేస్తారట. పోలీసు దళమంతా అత్యవసరమైన పనులలో నిమగ్నమై ఉంటుందని నిన్న ఒకప్రకటన వెలువడింది. అంటే ఉన్న తాధికారులు 24 గంటలూ డ్యూటీలోనే ఉంటారన్న మాట. కమ్యూనిస్టునాయకు లుంజేంతి కాలం వారానికి ఏడురోజులూ వీరు పనిచేస్తారట.

ఇంతకూ శ్రీకృష్ణేవ్ ఎక్కడుండేదీ తెలియలేదు. తానువచ్చిన నౌకలోనే ఖాంచేసి, నిద్రపోయి, సమావేశాలకు హాజరై తిరిగి వెడుతూ ఉంటారని సోవియట్ ప్రతినిధి వర్గ ఉద్యోగుల ద్వారా తెలిసింది.

కృష్ణేవ్ పర్యటన ఇలా ఉండగా క్యూబా ప్రధాని ఫిడెల్ కాస్ట్రోకు మాత్రం తాను ఎక్కడ వుండలేనని తెలుసుకున్నారు. ఇంతవరకు ఏ హోటలూ కూడా ఈయనకు వసతి కన్పించడానికి అనుమతించలేదు.

డిప్యూటీ పోలీసు కమిషనరు వాల్టర్ ఆంనిన్న ఒక ప్రకటన చేస్తూ బాల్టికా నౌకకు 100 మీటర్లకు తక్కువ దూరంలో ఏ నౌక కూడా వుండరాదనీ, తిరగరాదనీ, ఆదేశించారు. చాలినౌకలు కూడా అక్కడికి ఎగరటానికి వీల్లేదు. అనుమతి పత్రాలున్నవారు మాత్రమే సోవియట్ ప్రతినిధి వర్గ కార్యాలయం సమీపానికి చేరుకోగలరు.

ఆంధ్రపత్రిక

ఆంధ్ర ఎడిషన్లు:

ట్రేడ్ ప్రమోటింగ్ కార్పొరేషన్, బకింగ్ హాంపేట, విజయవాడ.

టెక్-20

ఒక టాటా-ఫైసన్ ఉత్పత్తి

నల్లులను చంపును

Zeigy

గరుగి దయచేసి



ఒంట్లో బాగుండ లేదా?

తల నొప్పి
జ్వర చిహ్నములు
జలుబు మరియు ఫ్లూ
దంతము నొప్పి
వీటన్నిటికి

'ASPRO'

వానికి 'ఆస్ప్రో' మాత్రమే కావలెను

'ఆస్ప్రో'లో మునుపెన్నడు కనుగొనని బలము చాలా శక్తివంతముగా, శరవేగంతో పనిచేసే సురక్షితముగా నొప్పులను, జ్వరమును తగ్గించుటలో ప్రపంచ మందంతటా గుర్తింపబడిన ఔషధము కలదు. కొన్ని వందల సంవత్సరముల నుండి ప్రేర్యాది, నమ్మకగల యీ శుద్ధమైన, ఆధునిక ఔషధము మీకు 'ఆస్ప్రో'లో లభించును.

వానికి 'ఆస్ప్రో'ను ఇవ్వండి

అతడు మరల నిజముగా స్వస్థత పొందును

'ఆస్ప్రో'పై నమ్మకము నిదర్శనము

ప్రపంచమందంతటా అనేకలక్షల జనులు ప్రతి రోజు వాడుతుంటారు. నమ్మకమూ నిమిత్తి కలిగియుటకు ప్రతి రోజు వాడుతుంటారు. నమ్మకం 'ఆస్ప్రో'లో గల యీ మరుగైన ఔషధమును వాడుచున్నారు.

లోకపు సేవలో ఏకైక దివ్యౌషధం : ప్యారి డి కేం. లి.



Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna, at The Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras-1. Editor: Sambhu Prasad. Phone: Madras 2644 & 21747. Hyderabad: 8703.